Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 17 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, మంగళవారం 14-01-2025 పేజీలు : 12 వెల : 2/-

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375









భాగ్యానిచ్చే భోగి, సరదా నిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ, కొత్త సంవత్సరంలోకి కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

## సెలవు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు. సంక్రాంతి పండుగ సందర్భంగా సత్యమేవజయతే కార్యాలయానికి సెలవు కావున పత్రిక పునర్దర్శనం 16.01.2025























# ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలి: సిఎం రేవంత్

రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం బోగీ పండగ సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా.. "నిర్బంధపు చీకట్లను రూపుమాపుతూ భోగి మంటలు కొత్త కాంతులు పంచుతాయి%ొ% ప్రజా పాలన తెచ్చిన మంచి మార్పులతో ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలి, ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు. ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు" అని పేర్కొన్నారు. ఇక, గాలిపటాలు ఎగురవేసేప్పుడు జాగ్రత్తగా ఉండాలని సిఎం సూచించారు. నాలుగు సంక్షేమ పథకాల అమలుకు.. సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భోగి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపుతూ, కొత్త కాంతులు పంచే భోగి మంటలు ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ప్రజా పాలన తెచ్చిన మంచి మార్పులతో అన్ని వర్గాలకు అంతా మంచి జరగాలన్నారు. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచటంతో పాటు వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నగదు సాయం, ఆహార భద్రతను అందించే కొత్త రేషన్ కార్డులు, గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందని అన్నారు. ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారందరికీ చేరాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి అన్నారు. వ్యవసాయంతో పాటు ఉపాధి కల్పన, పారిశ్రామిక రంగాలన్నింటా తెలంగాణ రాష్ట్రం తిరుగులేని పురోగమనం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




# స్వాతంత్ర సమయోధులు కీ"శే శివరావు షెట్కార్ వర్ధంతి సభలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే









**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపల్ లో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ తండ్రి కీ"శే శివరావు షెట్కార్ గారి 29 వ వర్ధంతి సందర్భంగా వారి వ్యవసాయ క్షేత్రంలోని సమాధి వద్ద ఏర్పాటు చేసిన సర్వధర్మ సమ్మేళనం సభా కార్యక్రమం లో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ సర్వతోముఖాభివృద్ధికి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యేలు అప్పారా వుషెట్కార్, శివరావుషెట్కార్, కిష్టారెడ్డి కృషి చేశారని.. వారి అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుని,శివరావుషెట్కార్ దేశ స్వాతంత్ర్యం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతి రేకంగా పోరాడినట్లు గుర్తు చేశారుఈ కార్యక్రమం లో అఖిల భారత సాధుసంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహారాజ్, కర్ణాటకలోని బాల్కి హీరేమఠం పీఠాధిపతి మహాలింగ పట్ట దేవరు,ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కార్,సంగీత జిత్తు షెట్కార్,డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షెట్కార్,టీపీసీసీ సభ్యులు కే శ్రీనివాస్, శంకరయ్యస్వామి, యువనేత సాగర్ షెట్కార్, శివరావు షెట్కార్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, అప్పారావు షెట్కార్ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్.ఎస్.పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్

**సత్యమేవ జయతే – మంగళపల్లి** ఈరోజు మంగళపల్లి గ్రామంలో ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది క్రికెట్ జట్టుకు టీ షర్ట్స్ అందజేయడం జరిగింది. ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఎల్లవేళలా విద్య, వైద్యం, క్రీడలను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాలను చేపడుతుంది ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పీ ఫౌండేషన్ డైరెక్టర్ అశ్విన్ కుమార్ మరియు కోఆర్డినేటర్స్ కొప్పు మహేష్, దుబ్బల భాస్కర్, సింగపాకుల కుమార్ రాము, కొప్పు శ్రీశైలం నరసింహ బాలరాజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.కొప్పు మహేష్ గారి నేతృత్వంలో టీ షర్ట్స్ పంపిణీ చేసి క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించడం జరిగింది

## పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు. ఎస్సై పోచయ్య



**సత్యమేవ జయతే:. రేగోడు** :రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రేగోడు పోలీసులు సోమవారం మండలంలోని కొండాపురం రేగోడు మధ్యన రోడ్డు మూలమలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను వాహనాలకు ఇబ్బందులు కలిగించే విధంగా పెరిగిన చెట్లను రేగోడు ఎస్సై పోచయ్య ఆధ్వర్యంలో జెసిబి తో చెట్లను తొలగించడం జరిగిందన్నారు,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వాహనదారులకు ఎస్సై పోచయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు బల్బిమ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్రీడలు మానసికొల్లాసానికి దోహదపడుతుయి క్రికెట్ టోర్ని స్పాన్సర్డ్ వెంకటేశం



**సత్యమేవ జయతే:మెదక్** క్రీడలు మానసికొల్లాసానికి దోహదపడుతుయని క్రికెట్ టోర్ని స్పాన్సర్డ్ రంగోలి వెంకటేశం అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని ఔరంగబాద్ శివారులో మూడు రోజుల పాటు క్రికెట్ టోర్ని జరిగింది. ఈ సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై వెంకటేశం మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతత తో పాటు ఉల్లాసం లభిస్తుందన్నారు. యువత క్రీడలతో పాటు చదువుల్లో రాణించి వార్డుకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అయన కోరారు.వార్డు అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తి తో ఆటలు ఆడాలన్నారు. ప్రతిసారి క్రీడలు నిర్వహించాలని అయన కోరారు.ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్ లో రాజేష్ టీం -భరత్ కౌశిక్ టీం లు తలపడగా భరత్ కౌశిక్ టీం గెలుపొందింది.గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రజలు రాజేష్,నరేష్, మురళి, రాజు, విష్ణు, వంశీ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ కార్డు ఉద్యమం



**సత్యమేవజయతేనారాయణఖేడ్** నారాయణఖేడ్ మండలం మాద్వార్ తాండ గ్రామానికి చెందిన మహిళలు గ్రామస్తులు అందరు కలిసి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 ను సెలవుదినంగా ప్రకటించాలని ప్రధానమంత్రి,ముఖ్యమంత్రి గార్లకకు పోస్టు కార్డు ద్వారా ఉత్తరం రాయడం జరిగింది

## బాధ్యతల నుంచి ప్రతిమ తొలగింపు ఇన్‌చార్జి సూపరింటెండెంట్ గా శ్రీనివాస్



**సత్యమేవ జయతే – నిజామబాద్** జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ గా పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ పీ.శ్రీనివాస్ ను నియమించినట్లు ఆరోగ్య ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు ఆదేశాల మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. మెడికల్ కళాశాలలో చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ పి.శ్రీనివాస్ ను ఇన్‌చార్జి సూపరింటెండెంట్ గా నియమితులయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రతిమా రాజ్ స్థానంలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ గా పీడీయాట్రిక్స్ ప్రొఫెసర్ పీ.శ్రీనివాస్ నియమితులయ్యారు. జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ విధులు నిర్వర్తించిన ప్రతిమారాజ్ వివాదాస్పదాలకు కేంద్ర బిందువుగా మారింది.ఇటీవల జిల్లా పర్యటనలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హెచ్చరించిన తీరు మారలేదు. ఆస్పత్రిలో రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించిన ఘటన జరిగి కొన్ని గంటలు మరవకముందే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మదిన వేడుకలు నిర్వహించి ఫంక్షన్ హాల్ గా మార్చిన దుస్థితిపై పత్రికల్లో వచ్చిన విషయం విధితమే. దీనిపై విచారణ చేసేందుకు వీలుగా ఆమెను ఆ పోస్టు నుంచి తొలగించి ఆ స్థానంలో శ్రీనివాస్ ను నియమించారు.

# సంక్రాంతి పండగ సంబరాలు ......











## సకల కాంతులు, సరికొత్త వెలుగుల లోగిలి
## ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పల్లెల్లో పొంగల్ సందడి
## నేడు భోగి, రేపు సంక్రాంతి, ఎల్లుండి కనుమ
## పిండి వంటల ఘుమఘుమలు.. హరిదాసుల కీర్తనలు..
## వాకిళ్లను ముద్దాడుతున్న రంగవల్లులు

**సత్యమేవ జయతే – భద్రాద్రి కొత్తగూడెం** పట్టణాల నుంచి సొంతూళ్లకు చేరుకుంటున్న పల్లెవాసులు సరికొత్త లోగిళ్ల సంక్రాంతి రానే వచ్చింది. ఏటా మకర సంక్రమణ నాడు వచ్చే సంక్రాంతి తమ జీవితాల్లో సకల కాంతులనూ నింపుతుందన్నది తెలుగు ప్రజల అభిలాష. అందుకే ఈ పండుగ అచ్చ తెలుగుదనానికి ప్రతీక. ముత్యాల ముగ్గులు, ముంగిళ్లలో గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలు, బసవన్నల విన్యాసాలు, పిండి వంటల ఘుమఘుమలు, గాలిపటాలతో చిన్నారుల కేరింతలతో ఇల్లంతటినీ సందడితో నింపే సకల శుభాలు వేదిక. తెలుగు ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకునే వేడుక. సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించిన నాటి నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుందని, గడచిన నెల రోజులుగా కొనసాగిన ధనుర్మాసం ముగుస్తుందని, దీనిని గుర్తుచేసుకుంటూనే సంక్రాంతిని జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. రైతులు చెమటోడ్చి పండించిన పంటలు సరిగ్గా ఇదే సమయంలో చేతికొస్తాయని, ధాన్యపు రాశులు ఇళ్లకు చేరతాయని, అందుకని రైతులందరికీ ఇది విశేషమైన పండుగ అని ప్రతీతి. దీంతో ఇంతటి విశిష్టమైన ఈ పండుగను ఘనంగా జరుపుకునేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. బతుకుదెరువు కోసం దూరప్రాంతాల్లో నివసిస్తున్న ఉమ్మడి జిల్లాలోని పల్లె ప్రజలందరూ ఇప్పటికే తమ సొంతిళ్లకు చేరుకుంటున్నారు. దీంతో మంగళవారం నుంచి 3 రోజుల పాటు ప్రతి ఇంట్లోనూ పండుగ వాతావరణం నెలకొంటుంది.

భోగ భాగ్యాల భోగి..

మకర సంక్రాంతికి ముందు రోజు వచ్చే పండుగ భోగి. ఈ భోగి పండుగ చాలా ఉత్సాహంగా ఉంటుంది. ఈ పండుగ రోజు ఇంట్లోని పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ వేకువజామునే నిద్రలేస్తారు. ఇంట్లో ఉన్న పుల్లలు, పాత సామగ్రి, ఆవుపేడతో చేసిన పిడకలు మొదలైన వాటితో మంటలు వేస్తారు. వీటినే భోగి మంటలు అని పిలుస్తారు. ఇక మరో ప్రత్యేకమైనది బొమ్మల కొలువు. ఇది మన పూర్వీకుల సంప్రదాయం. వారు వినియోగించిన వస్తువులను ఇప్పటి చిన్నారులు మర్చిపోకుండా ఉండాలనే ఉద్దేశంతోనే పలు రకాల బొమ్మలతో ఈ బొమ్మలకొలువును ఏర్పాటు చేస్తారు. ఈ బొమ్మల కొలువుకు ఇరుగుపొరుగు మహిళలను ఆహ్వానించి హారతి ఇస్తారు. చిన్నారుల తలలపై రేగిపండ్లు పోస్తారు. వీటినే భోగిపండ్లు అంటారు.

సంక్రాంతి అంటే సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. మకర సంక్రమణం జరిగింది కాబట్టే మకర సంక్రాంతి అని పిలుస్తారు. సంక్రాంతికి ముందురోజు వచ్చే పండుగ భోగి. సంక్రాంతికి తరువాత రోజు వచ్చేది కనుమ. ఈ పండుగను హిందువులు వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో పవిత్రంగా జరుపుకుంటారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో సంక్రాంతి అని, తమిళనాడులో పొంగల్ అని పిలుస్తారు. ఈ పండుగ సందడి నెల రోజుల ముందుగానే మొదలవుతుంది. ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు స్వాగతం పలుకుతుంటాయి. వేకువజామున హరినామ కీర్తనలతో హరిదాసులు నెల రోజుల ముందు నుంచే వస్తూ ఉంటారు. గంగిరెద్దులు వచ్చి దీవెనలు అందిస్తూ ఉంటాయి. మొత్తంగా ప్రతి పల్లెలోనూ సంప్రదాయం ప్రతిబింబిస్తుంది. తెలుగు వారి పెద్ద పండుగ కావడంతో ఈ పర్వదినాన అందరి గృహాలు ఇప్పటికే కొత్త అల్లుళ్లు, బంధుమిత్రులతో కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల నిమిత్తం హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు పట్టణాల్లో నివాసం ఉంటున్న తెలంగాణ పల్లె వాసులు సొంతూళ్లకు చేరుకుంటున్నారు.

సకల కాంతుల సంక్రాంతి..

సంక్రాంతి రోజు వేకువజామునే లేచి స్నానాలు చేసి ఆడబిడ్డలు ఇళ్ల ముందు ముగ్గులు వేస్తుంటే.. పెద్దవాళ్లు ఇంటికి తోరణాలు కడతారు. పనివారికి, ఇతర వృత్తిదారులకు పిండి వంటలను పంచిపెడతారు. కొత్త అల్లుళ్లకు ఈ పండుగ మరీ ప్రత్యేకం. కొత్తగా వివాహమైన కుమార్తెను, అల్లుడిని ఇళ్లకు పిలిచి ఘనంగా పండుగ జరుపుకుంటారు. నూతన వస్త్రాలు అందజేస్తారు. పండుగల అనంతరం వారిని సంతోషంగా పంపుతారు. కొన్ని ప్రాంతాల్లో ఈ రోజున పితృతర్పణాలు కూడా సమర్పిస్తారు. పెద్దలను గుర్తుచేసుకుంటారు.

కనుమ.. ముక్కతినాల్సిందే..

సంక్రాంతి తర్వాతి రోజు వచ్చేది కనుమ. ఈ పండుగ ఈ రోజున పశువులకు పూజ చేస్తారు. కనుమ అంటే ప్రతీ ఇంట్లో నాటు కోడిని కోసి ఆరగించడం ఆనవాయితీ. అది నేటికీ కొనసాగుతుంది. కనుమ రోజు ఇంటి నుంచి వేరే ప్రాంతానికి వెళ్లరు. దీని తర్వాత వచ్చే పండుగ ముక్కనుమ. ఈ పండుగకు పల్లెటూళ్లలో మంచి సందడి నెలకొంటుంది. అయితే పట్టణాల్లో ఈ పండుగ ప్రత్యేకతను చాటేందుకు భోగిమంటలు వేయడంతోపాటు ముగ్గుల పోటీలను నిర్వహిస్తూ.. గాలిపటాల పోటీలను నిర్వహిస్తూ ఉంటారు.

రంగవల్లుల శోభ..

మూడు రోజులపాటు జరిగే సంక్రాంతి పండుగకు వాకిళ్లు రంగవల్లులతో ప్రత్యేక శోభను సంతరించుకుంటాయి. ఆడబిడ్డలు పోటీపడి మరీ రథం ముగ్గులు వేస్తుంటారు. ఇంటి వాకిళ్లలో గొబ్బెమ్మలను పెట్టి అప్పుడే వచ్చిన పంటలను, ధాన్యాన్ని, ఇళ్లలో పండిన కూరగాయలను ముగ్గులపై ఉంచుతారు. ఇంటికి వచ్చిన డూడూ బసవన్నలకు కూడా ఆహారాన్ని అందించి గోవులను పూజిస్తారు.

## కొత్త అల్లుడికి మహా విందు108 రకాల వంటలతో డిన్నర్



**సత్యమేవ జయతే – సంగారెడ్డి** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్త అల్లుడికి 108రకాల వంటలతో విందును ఇచ్చారు. సంగారెడ్డిలోని శాంతినగర్ లో ఈ విందు కార్యక్రమం జరిగింది. పసల్ వాది మాజీ సర్పంచ్ మంగ రాములు నివాసంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల మంగరాములు రెండవ కుమార్తె డాక్టర్ నిషా వివాహాన్ని డాక్టర్ శ్రీకాంత్ రాయితో నిర్వహించారు.అదేవిధంగా సినీ నటుడు ఏడిద రాజా కుమార్తె మేఘన వివాహాన్ని లక్ష్మణ్ యాదవ్ తో జరిపారు. ఈ రెండు కొత్త జంటలకు కొత్త జంటలను విందుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా 108 వంటకాలను తయారుచేసి వారికి వడ్డించారు. ఆత్మీయుల ఆనందోత్సాహాల మధ్య ఈ విందు కార్యక్రమాన్ని నిర్వహించడంతో కొత్త అల్లుళ్లు సంబరపడ్డారు.ఏడిద రాజా కృష్ణవేణి దంపతులతో పాటు నాగ శంకర్ పద్మ దంపతులు, శంకర్రావు సీతామహాలక్ష్మి దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాను రాను సంప్రదాయాలు కనుమరుగవుతున్న సమయంలో ఇలాంటి విందును ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## సైకో భర్తను హతమార్చిన భార్యలు



**సత్యమేవ జయతే – సూర్యాపేట సూర్యాపేట:** జిల్లాలో దారుణం జరిగింది. చివ్వేంల మండలం, గుర్రం తండాలో ఈ దారుణం చోటు చేసుకుంది. కన్న కూతురిపై సైకో తండ్రి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. కూతురుతో పాటు తన ఇద్దరు భార్యలను సయితం వేధిస్తున్నాడు. భర్త ఆగడాలు మితిమీరడంతో వేధింపులు తాళలేక సహనం కోల్పోయిన భార్యలు సైకో భర్తను హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## హైదరాబాద్లో భారీగా చైనా మంజ పట్టివేత



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్: ప్రస్తుతం విరివిగా వాడబడుతున్న చైనీస్ మాంజా పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా మానవ ప్రాణాలకు, పక్షులకు ప్రాణాంతకంగా మారుతోంది. సుప్రీంకోర్టు మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై నిషేధం విధించినప్పటికీ, దాని ఉపయోగం బహిరంగంగా కొనసాగుతోంది.

ఈ మాంజాలో ఉపయోగించే నైలాన్ మరియు ఇతర సింథటిక్ పదార్థాలు జీవఅధోకరణం చెందనివి మాత్రమే కాదు, దాని పదునైన దారాల కారణంగా ప్రతి సంవత్సరం వేలాది మంది అమాయక పక్షులు మరియు పౌరులు తీవ్రంగా గాయపడుతున్నారు. ఉదాహరణకు, గత సంవత్సరం, దేశవ్యాప్తంగా 500 కంటే ఎక్కువ పక్షులు మరియు 100 మంది పౌరులు చైనీస్ మాంజా కారణంగా ప్రమాదాలకు గురయ్యారు. రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు రెట్టింపు అయిన పండుగల సమయంలో ఈ సమస్య మరింత పెరుగుతుంది.

కాబట్టి, చైనీస్ మాంజాపై నిషేధాన్ని ఖచ్చితంగా అమలు చేయడానికి క్రింది చర్యలు తీసుకోవాలని కి వినయపూర్వకమైన అభ్యర్థన

1. నిషేధిత పదార్థాల విక్రయం మరియు వినియోగాన్ని ఖచ్చితంగా పర్యవేక్షించాలి.
2. ఈ మెటీరియల్‌పై ఖచ్చితమైన చర్య తీసుకోవాలని పరిపాలన మరియు పోలీసు శాఖను ఆదేశించాలి.
3. దాని ప్రమాదాలు మరియు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి సమర్థవంతమైన ప్రచారాలను అమలు చేయాలి.
4. పాఠశాలల్లో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఈ విషయంపై పిల్లలకు అవగాహన కల్పించడం అవసరం.
5. చైనీస్ మాంజా యొక్క "ఆన్‌లైన్ విక్రయం"పై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి.
6. దోషులపై కఠిన చట్టపరమైన చర్యలు ఉండేలా చూడాలి.

దీనితో పాటు, సాంప్రదాయ మరియు పర్యావరణ అనుకూలమైన మాంజాను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, తద్వారా పౌరులు వారి సంప్రదాయాలను సురక్షితంగా అనుసరించవచ్చు మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చు.

ఈ తీవ్రమైన సమస్యపై ప్రభుత్వం సత్వర మరియు ఖచ్చితమైన చర్య తీసుకుంటుందని మేము విశ్వసిస్తున్నాము, తద్వారా ఈ ప్రమాదకరమైన సమస్య నుండి పౌరులు మరియు పర్యావరణాన్ని రక్షించవచ్చు.

## చైనా మాంజా విక్రయిస్తున్న దుకాణదారులపై కేసు నమోదు



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద గల గాలి పటాల దుకాణాలను సోమవారం స్థానిక ఎస్ఐ రావుల శ్రీశైలం ఆకస్మిక తనిఖీ చేశారు గాలి పటాల దుకాణాలలో విక్రయిస్తున్న మాంజాను పరిశీలించారు.చైనా మాంజా ప్రమాదకరమని హెచ్చరించారు.చైనా మాంజ విక్రయిస్తున్న రెండు దుకాణాలపై కేసులు నమోదు చేశారు . చైనా మాంజాతో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



## ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

**సత్యమేవ జయతే:మెదక్** మెదక్ జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని, గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో భగవంతుడి అనుగ్రహంతో అభివృద్ధి పథంలో పయనించాలన్నారు.



## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మెదక్ మాజీ ఎమ్మెల్యే

మెదక్ జిల్లా ప్రజలకు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేసి సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## ప్రపంచంలో జరిగిన విప్లవాత్మకమైన మార్పులు మేధావులతోనే సాధ్యమైందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



**సత్యమేవ – జయతే హైదరాబాద్** హైదరాబాద్ : బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాముని సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో రాష్ట్ర స్థాయి బీసీ లెక్చరర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ ఉద్యమం అత్యంత బలంగా ఉందని, రానున్న కాలం బీసీ రాజ్యమేనని వెల్లడించారు. బీసీ మేధావులు బలమైన ఉద్యమం చేపడితే పాలకులు దిగివచ్చి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. బీసీలకు భిక్షం వద్దు, రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించాలన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం అత్యంత బలంగా ఉందని, అందుకు రాజ్యాంగాన్ని సవరించి, ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద కులాలకు గౌరవం అధికారం ద్వారానే సాధ్యమౌతుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో 32 మంది జడ్జీలు ఉన్నా..అందులో ఒక్క బీసీ కూడ లేరని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాలనీకి సంతోషం లేకుండా పోయింది.

### మన్నెంపల్లి కెనాల్‌కు మళ్లీ గండి..
### ఎస్సీకాలనీలోకి నీళ్లు
### ఇండ్లలోకి చేరడంతో తడిసిన సామగ్రి
### ఇప్పటికే మూడుసార్లు తెగినా నిర్లక్ష్యం వీడని అధికారులు
### మండిపడుతున్న గ్రామస్తులు





**సత్యమేవ జయతే - జగిత్యాల** పండుగ పూట మండలంలోని మన్నెంపల్లిలో గల ఎస్సీ కాలనీకి సంతోషం లేకుండా పోయింది. ఆదివారం తెల్లవారుజామున డీ 4 కెనాల్‌కు మళ్లీ గండిపడడంతో జలదిగ్బంధంలో చిక్కుకున్నది. గతంలోనే మూడుసార్లు గండిపడినా అధికారులు తూతూ మంత్రంగా మరమ్మతులు చేసి చేతులు దులుపుకోవడంతో సమస్య మళ్లీ పునరావృత మవుతున్నదని, ఇదేం నిర్లక్ష్యమని ప్రజలు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లి రిజర్వాయర్ నుంచి వచ్చే ప్రధాన కాలువ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామం మీదుగా సైదాపూర్ వెళ్తుంది. ఇదే క్రమంలో పీచుపల్లి వద్ద డీ4 కాలువ విడిపోయి తిమ్మాపూర్, మానకొండూర్ మండలాల్లోని పలు గ్రామాలకు సాగునీటిని అందిస్తుంది. ఈ క్రమంలో మన్నెంపల్లి మీదుగా చంజర్ల తదితర గ్రామాల మీదుగా వెళ్లే ఈ కెనాల్, గ్రామంలోని ఎస్సీ కాలనీ పైన కాలువ కట్ట పరిమాణం తక్కువ మోతాదులో ఉండడం, ఎత్తుగా ఉండడంతో నీళ్లు మర్లపడుతున్నాయి. దీనికి తోడు కాలువలో చెత్తాచెదారం తీయకపోవడంతో నీరు వెళ్లలేక తరచూ గండిపడుతున్నది. ఇప్పటికే మూడు సార్లు తెగిపోగా, ఆదివారం తెల్లవారుజామున మరోసారి గండిపడడంతో మన్నెంపల్లి ఎస్సీ కాలనీ జలమయమైంది. వీధులన్నీ నీటితో నిండిపోయాయి. అయితే కాలువ గండి పడిన సమీపంలో గుట్ట ఉండగా, దాని వరద నీళ్లు బయటకు వెళ్లేందుకు కెనాల్ కింద నుంచి డీబీ ఏర్పాటు చేశారు. గండి నుంచి బయటికి వస్తున్న నీరు ఆ డీబీ గుండా గ్రామంలోకి చేరుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రజలకు సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి బండి సంజయ్, కలెక్టర్ పమేలా సత్పతిని ఆదేశించి, ఘటనపై ఆరా తీశారు. గ్రామాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించి, బాధితులతో మాట్లాడారు.

**వరద వచ్చి ముంచేసింది**

ఆదివారం తెల్లవారే సరికి వరద వచ్చి ఇంటిని ముంచేసింది. ఇది ఒక్కసారి జరగలే. గతంలో ఇలానే జరిగింది. అప్పటిమందం సమస్య పరిష్కరించి వదిలేస్తున్నరు. మళ్లీ పునరావృతం అవుతున్నది. పొద్దుపొద్దున్నే నీళ్లు రావడంతో ఇంట్ల సామాన్లన్నీ తడిచిపోయినయ్. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం స్పందించి మాకు మరోసారి సమస్య లేకుండా చూడాలి.

**తాత్కాలిక మరమ్మతులు చేస్తం..**

200 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న డీ4 కాలువకు స్థాయికి మించి రైతులు నీటిని మళ్లించుకున్నారు. దీంతో సామర్థ్యం సరిపోక తెగిపోయింది. గతంలో సైతం అదే ప్రాంతంలో తెగిపోయింది. శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే పలు కారణాలతో రిజెక్టు అయింది. ప్రస్తుతం తెగిన గండికి తాత్కాలిక మరమ్మతులు చేపించి దిగువన ఉన్న రైతులకు నీటిని అందిస్తం. శాశ్వత పరిష్కారానికి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తం

**వరదచ్చి ఇంట్ల సొత్తది..**

కాలువ తెగినప్పుడల్లా నీళ్లచ్చి ఇంట్ల సొత్తన్నయ్. వరదచ్చి సక్కగ ఇంట్లకు ఉర్కచ్చి సమానంత కరాబైతది. ఆదివారం తెల్లవారేటల్లకు వరద అచ్చింది. ఒక్కన్నే ఉంట. ఈ వరద లకే ఇళ్లు కూలేటట్టుంది. సామాన్లన్నీ తడిసినయ్. అందుకు నేటట్టులేదు, తినేటట్టులేదు. గిట్లుంది పరిషాను. మాకు ఇండ్లిత్తం అన్నరు. మా దిక్కు సూసినోళ్లు లేరు. మళ్లోసరి నీళ్లు రాకుంట సూడాలె.

## సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి.



**సత్యమేవ జయతే న్యూస్/నర్సాపూర్** మెదక్ జిల్లా నర్సాపూర్. రాష్ట్ర మరియు నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు శాసన సభ్యురాలు వాటిక సునీత లక్ష్మారెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రైతులు సుభిక్షంగా ఉండాలని నర్సాపూర్ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్న అని ఆమె ఈ సందర్భంగా.భోగీ అందరి జీవితాల్లో భోగ భాగ్యాలు తేవాలి నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డితెలుగు ప్రజలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి భోగి పండుగ మనందరి జీవితాల్లో భోగ-భాగ్యాలను తీసుకురావాలి

సంక్రాంతి పండుగ రోజున ముగ్గుల్లాగా మన జీవితంలో సంతోషం వెల్లివిరియాలి ,కనుక పడుగ మనం కనేటటువంటి కళలను సాకారం చేయాలి

అందరికీ భోగి..సంక్రాంతి, కనుమ పర్వదిన శుభాకాంక్షలు అని సునితారెడ్డి చెప్పారు

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్

ఈ సందర్భంగా డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ, అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని,సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే, సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని,సంక్రాంతి సందడి, కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ, ఆర్టీఐ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మరొక్కసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వాతంత్ర్య సమరయోధులు కీ"శే శివరావుషెట్కార్ క్రికెట్ టోర్నమెంట్



**సత్యమేవజయతేనారాయణఖేడ్** నారాయణఖేడ్ పట్టణంలో ఈనెల 16వ తేది నుంచి తహసీల్ గ్రౌండ్ ( అప్పారావు షెట్కార్ స్టేడియం ) లో సమరయోధులు కీ"శే శివరావు షెట్కార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నందున దానికి సంబంధించిన కరపత్రాలను జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రణాళిక సభ్యులు నగేష్ షెట్కార్,రాష్ట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్,సాగర్ షెట్కార్ తదితరులు ఉన్నారు .

### మంద జగన్నాథం మరణంతో తెలంగాణ ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయిందని మాజీ మంత్రి కేటీఆర్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : పాలమూరు జిల్లా రాజకీయాల్లో మాజీ ఎంపీ మందా జగన్నాథం తనదైన ముద్ర వేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన మంద జగన్నాథం పార్థివ దేహాన్ని కేటీఆర్, ఇతర నాయకులు. సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... మంద జగన్నాథం మరణంతో తెలంగాణ ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయిందని తెలిపారు. పాలమూరు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని అన్నారు. నాలుగు సార్లు ఎంపీగా అయన అందించిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. వివాదరహితుడు సౌమ్యుడు..తెలంగాణ మేలు కోరుకున్న వ్యక్తి అని చెప్పారు.మహబూబ్‌నగర్ అభివృద్ధిని మందా జగన్నాథం ఆకాంక్షించారని కేటీఆర్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు




**సత్యమేవజయతినారాయణఖేడ్** నారాయణఖేడ్ మండలం జుజాల్ పూర్ గ్రామంలోని ఈ తక్షిల పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబర కార్యక్రమాలు భాగంగా ముగ్గుల పోటీలు మరియు పతంగుల పోటీలు నిర్వహిస్తామని 15 1 2025 బుధవారం రోజున మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలుచుకున్నవారు భవాని డిజిటల్ గ్రాఫిక్స్ లో సంప్రదించగలరు 14వ తేదీ మంగళవారం 5గంటల లోపు ముగ్గుల పోటిలో పాల్గొనదలచుకున్న వారు సంప్రదించగలరు .ముగ్గుల పోటీల్లో బహుమతుల స్పాన్సర్ గా శ్రీమతి అనుపమ సంజీవరెడ్డి, పతంగుల పోటీలో మెమోంటో స్పాన్సర్ గా శ్రీమతి చందన లయన్ రాజ్ కుమార్ విజేతలకు బహుమతుల ప్రధానం స్థానిక శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీద జరుగును అని లయన్స్ క్లబ్ సభ్యులు రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపినారు.

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు మాజీ సర్పంచ్ నాయికోటీ సుప్రజా భాస్కర్




**సత్యమేవ జయతే: టేక్మాల్** టేక్మాల్ ప్రజలందరికీ తాజా మాజీ సర్పంచ్ నాయికోటీ సుప్రజా భాస్కర్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో సంక్రాంతి పండుగను సుఖ సంతోషాల నడుమ సంబురాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రైతులు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. మకర సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేసి సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి



సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లి కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి లో సోమవారం జరిగింది. స్థానికులకు వివరాలు. మెదక్ పట్టణంలోని గోల్కొండ కాలనీకి చెందిన కసాపురం బొందయ్య (50) కౌడిపల్లి మండలం కంచన్ పల్లి రామాచార్యులు 96వ ఆరాధన దినోత్సవాలకు స్కూటీపై వెళు న్నాడు. ముందు వెళ్తున్న సైకిల్ ను తప్పించబోయి కిందపడ్డాడు. ఈ కార్యక్రమంలో వెనక నుంచి అతని పైకి కారు ఎక్కడంతో తీవ్ర గాయపడి మరణించాడు




## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అక్రమాలకు తావివ్వొద్దు.. మంత్రి కోమటిరెడ్డి

%ఖమ్మం %-% త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటనలు ఉంటాయని, ఇందిరమ్మ ఇళ్లపై ఆరా కూడా తీస్తారన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అక్రమాలు జరగకుండా చూడాలన్నారు. భవనాలున్న వారికి ఇళ్లు ఇస్తే మొదటి బాధ్యులు కలెక్టర్ అవుతారని తేల్చి చెప్పారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో నేడు జరిగిన ఇందిరమ్మ ఇళ్ల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ%ౌ% అర్హులైన వారికి ఇళ్లు రావాలన్నారు. అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించాల్సి వుంటుందని తేల్చి చెప్పారు. అధికారులు, సిబ్బంది అలసత్వం ఉండొద్దని అంటూ, గ్రామాలు మీ ఇళ్లు అనుకుని పని చేయండని మంత్రి సూచించారు.

అలాగే, ప్రజాపాలనలో ప్రజలు ఎంతో ఆశతో, నమ్మకంతో ఈ ప్రభుత్వాన్ని గెలిపించారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. వారి కోసం ఒక్కొక్కటిగా పని చేసి పెడుతున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా లాంటి కార్యక్రమాలు ఈనెల 26 నుంచి అమలు చేస్తామన్నారు. ప్రతి అర్హుడైన పేదవాడికి న్యాయం జరిగేలా ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. అర్హుడైన ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తామన్నారు. రెవెన్యూ మంత్రి కూడా ఖమ్మం జిల్లా వ్యక్తేనని, ఆయన దగ్గర ఉండి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

## ఘనంగా బిఆర్ఎస్ నారాయణఖేడ్ మండల ఉప అధ్యక్షులు నర్సింలు జన్మదిన వేడుకలు



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణ్ ఖేడ్ మండల బిఆర్ఎస్ ఉప అధ్యక్షులు నర్సింలు గారి జన్మదినాన్ని పురస్కరించుకొని నారాయణఖేడ్ పట్టణంలో మాజీ జడ్పీటీసీ రాథోడ్ లక్ష్మి బాయి రవీందర్ నాయక్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది వారితో పాటుగా బి ఆర్ ఎస్ వి నియోజకవర్గం అధ్యక్షులు అంజగౌడ్, మండల పార్టీ ఉప అధ్యక్షులు నర్సింలు యాదవ్, మాజీ చాప్టా సర్పంచ్ సంగప్ప,కుర్మ సంఘము తాలూకా ఉప అధ్యక్షులు మల్గొండ, అబ్బు పటేల్,బి ఆర్ ఎస్ నాయకులు కర్ర సర్దార్ నాయక్,శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## దుబ్బాక మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ బోయ యాదగిరి ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**సత్యమేవ జయతే -దుబ్బాక** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై నా దుబ్బాక మున్సిపల్ దుంపల పల్లి గ్రామానికి చెందిన %ూఙూజూ% డైరెక్టర్ బోయ యాదగిరి గారిని ఈరోజు వారి స్వగృహంలో కలిసి వారిని పరామర్శించడం జరిగింది. ప్రమాదానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ గడిల జనార్ధన్ రెడ్డి అనంతుల శ్రీనివాస్ కొంగరి రవి మల్లు గారి రామచంద్రారెడ్డి పెద్ద గుండవెల్లి మాజీ సర్పంచ్ సద్దిరాజీ రెడ్డి దుబ్బాకమండల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు..





### పాల్గొన్న నారా, నందమూరి కుటుంబాలు
### మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు ఆటల పోటీలు..
### బహుమతులు ప్రదానం చేసిన సీఎం దంపతులు..
### పోటీల్లో పాల్గొన్న ప్రతీ మహిళలకు రూ.10,116 నగదు..

నారావారి పల్లె %-% ముఖ్యమంత్రి చంద్రబాబు స్వగ్రామంలో సంక్రాంతి వేడుకలు అంబరంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలలో చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరీలు పాల్గొన్నారు.. వారితో పాటు నందమూరి కుటుంబాలు కూడా పాల్గొన్నాయి ముందుగా గ్రామంలో బోగి మంటలు వేశారు.

ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.., విద్యార్థులకు బెలూన్ బ్లాస్టింగ్, మ్యూజికల్ చైర్స్ బెలూన్ బ్లాస్టింగ్,గన్ని బ్యాగ్ రేస్ లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్, పొటాటో గ్యాదరింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ముఖ్యమంత్రి మనవడు నారా దేవాన్ష్ సందడి చేశాడు.. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు సీఎం దంపతులు..ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ.. ఈ పోటీల్లో పాల్గొన్న అందరూ గెలుపొందినట్టే.. విన్నర్లను డిసైడ్ చేయడం మాకు చాలా కష్టం అయ్యిందన్నారు.. అందరికీ బహుమతులు అందిస్తాం.. ఈ పండుగ మీతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ పండుగ మీ జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాక్షించారు..మరోవైపు.. భువనేశ్వరి మాట్లాడుతూ.. అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.. ముగ్గుల పోటీల్లో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందన్నారు%ౌ% ఫస్ట్, సెకండ్, థర్డ్ అని కాదు.. ఈ పోటీల్లో 120 మంది పాల్గొన్నారు.. చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.. ఎంతో కష్టపడి ముగ్గులు పెట్టారు.. దీంతో ఈ పోటీల్లో పాల్గొన్నవారందరికీ ప్రతీ మహిళలకు సాయం చేయాలని ఇప్పుడు నిర్ణయించుకున్నానని చెప్పారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళ ఇళ్లకు రూ.10,116 పంపిస్తానని ప్రకటించారు.. డబ్బులతో వెల కట్టాలని కాదు.. వాళ్లను చూసి నాకు చాలా సంతోషం కలిగి.. ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు.. అందరూ సంతోషంగా బతకాలని ఆ దేవుడిని కోరుకుంటున్నట్టు వెల్లడించారు నారా భువనేశ్వరి..మరోవైపు నారావారిపల్లెలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొంటున్నారు సీఎం చంద్రబాబు .. 15 ఈ ఆటోలు, నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు.. గ్రామంలో సబ్ స్టేషన్, ఏ.రంగంపేటలోని హైస్కూల్‌లో కోటి రూపాయలతో డిజిటల్ క్లాస్ నిర్మాణానికి పునాదులు వేశారు.. సీఎం ఇంటి ఎదుట స్వర్గీయ నందమూరి రామారావు, బసవ తారకం విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి, నందమూరి రామకృష్ణ, నందమూరి వసుంధర, దేవాన్ష్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు, చంద్రగిరి, పలమనేరు, నగరి శాసనసభ్యులు పులివర్తి నాని, అమర్నాథరెడ్డి, గాలి భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



రామచంద్రాపురం:తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు సర్వీసులోడిపై నడుచుకుంటూ వెళుతున్న ఒక గుర్తుతెలియని వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొన సంఘటనలో ఆ వ్యక్తి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల ఎనిమిదో తేదీన మృతి చెందాడు. కొల్లూరు పోలీసుల కథనం ప్రకారం. ఈనెల6 వ తేది రాత్రి కొల్లూరు రింగ్ రోడ్డును అనుకొని ఉన్న సర్వీస్ రోడ్డుపై ఓ గుర్తు తెలియని వ్యక్తి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఆ సమయంలో అతన్ని గుర్తు వాహనము వచ్చి ఢీ కొట్టింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని తీవ్రగాయాలు పాలైన ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 8వ తేదీ రాత్రి మృతి చెందాడు. మృతుని ఒంటిపై నలుపు, తెలుపు , ఆకుపచ్చ రంగు టీషర్ట్ ధరించి ఉన్నాడు. మృతుని కుడి చేతి భుజంపై ఓం అనే పచ్చబొట్టు ఉంది. మృతుని వివరాలు ఎవరికీ తెలుస్తే కొల్లూరు పోలీసులను సంప్రదించాలని కోరారు. లేదా ఈ నెంబర్లను సంప్రదించాలని 8712663373,8712663338 కొల్లూరు పోలీసులు కోరారు.

# రూ.35 కోట్లతో అన్నదానం సత్రం-మంత్రి పొన్నం

### %రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
### మ్యూజికల్ ఫౌంటెన్ ఏర్పాటు చేస్తాం
### వేములవాడ రాజన్నకు ప్రత్యేక పూజలు
### పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, అధికారులు
### మొక్కులు చెల్లించుకున్న మంత్రి
### నిత్యాన్నదానానికి రూ.40 లక్షలు ప్రకటించిన మంత్రి
### రూ.100కోట్లు విరాళ సేకరణకు లక్ష్యం
### డోనర్స్ ముందుకు రావాలని పొన్నం పిలుపు



వేములవాడ : దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌లు సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. విప్ ఆది శ్రీనివాస్ తోపాటు ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నిత్య అన్నదాన సత్రం ఏర్పాటుకు ముఖ్యమంత్రి రూ. 35 కోట్లను మంజూరు చేస్తూ జీవో కూడా విడుదల చేశారని చెప్పారు. అన్నదాన సత్రం భవన నిర్మాణానికి టెండర్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అన్నదాన నిరంతరం కొనసాగడానికి ట్రస్ట్ లో ఇప్పటికే రూ. 20 కోట్లు ఉన్నాయని, దానిని వంద కోట్లు చేసే బాధ్యత జిల్లా ప్రజా ప్రతినిధులది, అలాగే ఈ ప్రాంత ప్రజలది అన్నారు.

రూ.40 లక్షలు విరాళం ప్రకటించిన మంత్రి%ౌ

%నిత్యాన్నదానానికి తమ కుటుంబం తరుపున రూ. 40 లక్షలను విరాళంగా ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రకటించారు. రాజరాజశ్వర స్వామి భక్తులు కూడా విరాళం ఇవ్వాలని కోరారు. దేవస్థానం పేరు మీద బ్యాంక్ అకౌంట్ లో రశీదులు తీసుకొని విరాళాలు ఇవ్వాలని సూచించారుర. స్థానిక ఎమ్మెల్యేలు, ఈవోనీ కలిసి విరాళాలు ఇవ్వొచ్చు అని తెలిపారు. వేములవాడ రాజన్న అన్నదాన ట్రస్ట్ కి సంబంధించి విరాళాలు ఏవి ఇచ్చిన సరే.. రైతులు బియ్యం, కూరగాయలు కూడా ఇవ్వొచ్చు అని ఆయన తెలిపారు. తాము హైదరాబాద్ లో డోనర్స్ ను కలుస్తామన్నారు. వేములవాడ దర్శనంలో కోడె టికెట్, అభిషేకం టికెట్ తీసుకొని దర్శనం చేసుకున్నామన్నారు. %టీటీడీ దేవస్థానం మాదిరిలా అందరికీ టికెట్ తీసుకుని ప్రత్యేక దర్శనం చేసుకోవచ్చు మంత్రి అన్నారు. శ్రీశైలంలో ఉన్నట్లే మ్యూజికల్ ఫౌంటెన్ వేములవాడలో లార్డ్ శివ ఉండేలా చేస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ ప్రదక్షిణ నిర్వహించిన అనంతరం గర్భగుడిలో కొలువుదీరిన శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు అధికారులు ప్రముఖులకు ఆశీర్వచనం గావించి స్వామివారి చిత్రపటం, మహాప్రసాదాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. వారి వెంట ఆలయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యం



సత్యమేవ జయతే-పటాన్ చెరు జుట్టు సాయి వరుణ్ %ూ/శీ% నర్సయ్య ,వయసు: 15 సంవత్సరాలు,వృత్తి: తొమ్మిదవ తరగతి ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ %=/ూ% విజేత కాలనీ, ముత్తంగి తేదీ: 13-01 2025 నాడు ఉదయం 8:30 సమయంలో ఇంటిలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్లిపోయినాడు తిరిగి రాకపోవడంతో అతన్ని గురించి చుట్టుపక్కల ఏరియాలో మరియు అతని బంధువుల దగ్గర,తన స్నేహితుల దగ్గర వెతికి చూడగా జాడ తెలియలేదు. ఇంటి నుంచి వెళ్లేటప్పుడు తెలుపు రంగు షర్టు మరియు బ్లూ కలర్ జీన్స్ ధరించి ఉన్నాడు. ఎత్తు 5.2 కలదు,తెలుపు రంగులో ఉంటాడు.

అతని జాడ తెలిసినచో ఈ క్రింది నంబర్స్ లకి సంప్రదించగలరు.

%జవశ్రీశ్రీ చీశీ:8712656724,
8712656756.

# లగ్జరీ వాటర్: ప్రపంచంలో దీన్ని మించిన నీరే లేదా?









వాటర్ బాటిల్ ధర వందలాది డాలర్లు ఉంటుంది కుళాయి నీరు, మినరల్ వాటర్ కంటే ఇలాంటి నీరు శ్రేష్టమైనదని ఆ రంగానికి చెందిన నిపుణులు చెప్తున్నారు. దీన్ని ఫైన్ వాటర్ అంటున్నారు. చేపలు, మాంసం వంటి ఆహారాలు తినేటప్పుడు వాటితో వైన్ వంటి పానీయాలు కాకుండా ఈ ఫైన్ వాటర్ తాగొచ్చని చెప్తున్నారు.ాలా ఎక్కువ ధరకు విక్రయిస్తున్న ఈ నీటిని వివిధ సహజ వనరుల నుంచి సేకరిస్తున్నారు.అగ్నిపర్వత శిలలు, హిమనీనదాలలో కరిగిన మంచు, మంచు బిందువుల నుంచి సేకరిస్తున్నారు.నేరుగా మేఘాల నుంచి కూడా సేకరించొచ్చు.ఏ వనరుల నుంచి దీన్ని సేకరిస్తారో ఆ వనరుల సహజ లక్షణాలు ఈ నీటిలో ఉంటాయి. పైగా ఇది ప్రాసెస్ చేయని నీరు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి ఫైన్ వాటర్ బ్రాండ్స్ చాలా ఉన్నాయి.దీనికి సంబంధించిన నిపుణులూ ఉన్నారు. వైన్ రుచి చూసేవారు ఉన్నట్టే ఈ ఫైన్ వాటర్‌ను రుచిచూసే వారు కూడా ఉన్నారు.ఈ నీటిలోని ఖనిజాలు, రుచి, తాగినప్పుడు కలిగే అనుభూతిని చెప్పడమే వీరి ఉద్యోగం.

"ఈ ప్రపంచంలో ప్రతి నీటి బిందువు దేనికదే ప్రత్యేకం. దానికో ప్రత్యేకమైన రుచి ఉంటుంది" అని లండన్‌లోని నీటిని రుచిచూసే నిపుణుడు, వాటర్ కన్సల్టెంట్ మిలిన్ పటేల్ చెప్పారు.ఈయన కుళాయి, బాటిల్ నీరు సహా ఫైన్ వాటర్‌ను టేస్ట్ చేయాలనుకునేవారి కోసం ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తుంటారు. వివిధ రకాలైన తాగునీరు, వాటి రుచులపై ప్రజలకు.. ప్రత్యేకించి యువతరానికి అవగాహన కలిగించాలనే చెప్పారు."స్కూల్లో సహజ నీటి చక్రం గురించి చదువుకుంటాం. నీరు ఆవిరి కావడం, ఘనీభవించడం, వర్షించడం వంటివి ఎలా జరుగుతాయో నేర్చుకుని ఉంటాం. కానీ ఓ ముఖ్యమైన విషయాన్ని మరిచిపోయాం. అదే రీమినరలైజేషన్" అని చెప్పారు."నేలపైన వర్షం పడగానే. అది భూమిలోకి ఇంకిపోతుంది. తరువాత వివిధ శిలలు, నేలలలోంచి ప్రవహించి, కాల్షియం, మెగ్నిషియం, పొటాషియం, సిలికా లాంటి ఖనిజాలను నిక్షిప్తం చేసుకుంటుంది. దీనివల్ల నీటిని రుచిచూసినప్పుడు మనకు ఖనిజాల రుచి తెలుస్తుంది" అని పటేల్ తెలిపారు.%ఫొటో క్యాప్షన్,ఫైన్ వాటర్ హవాయిలోని అగ్నిపర్వత శిలల నుంచి, లేదా నార్వేలో కరిగిన మంచుఫలకం నుంచో, లేదంటే టాస్మెనియాలో ఉదయాన్నే కురిసిన మంచు బిందువుల నుంచో రావచ్చు.మట్టి మీదుగా ప్రవహించే నీరు కాకుండా.. మంచు ఫలకాలు, వర్షం లాంటి వనరుల నుంచి వచ్చే నీటిలో, బావులు, బుగ్గల నుంచి వచ్చే నీటితో పోల్చినప్పుడు మొత్తంగా కరిగిపోయే ఘనపదార్థాలు (టోటల్ డిజాల్వ్‌డ్ సోలిడ్స్- టీడీఎస్) తక్కువ స్థాయిలో ఉంటాయి.పటేల్ దగ్గర అనేక రకాల నీటి కలెక్షన్ ఉంది. అందులో కుళాయి నీటి నుంచి.. 318 అమెరికన్ డాలర్లు (సుమారు 27వేల రూపాయలు) ఖరీదు చేసే నీటి సీసా వరకు ఉన్నాయి.

వీటిని ప్రజలు రుచిచూసిన తరువాత, ఆయా నీళ్ళు ఎలాంటి ప్రత్యేకమైన రుచిని కలిగి ఉన్నాయో కనుక్కోవడానికి ప్రయత్నిస్తుంటారు."నీరు కేవలం రుచిలేనిది కాదనే విషయాన్ని తెలుసుకునే అవకాశాన్ని మేం ప్రజలకు కల్పిస్తాం. మీరు ఎప్పుడైతే మనస్ఫూర్తిగా మంచినీరు తాగుతారో ఆ తరువాత మీ నోటి నుంచి వచ్చే మాటలకు మీరే ఆశ్చర్యపోతారు" అని పటేల్ వివరించారు.

"ఇక్కడ ప్రజలు నీటిని రుచి చూశాకా వారి నుంచి వెలువడే అందమైన భాషను ఎన్నోసార్లు విన్నాం. "మృదువుగా ఉంది, క్రీమీగా అనిపించింది, జలదరింపు కలిగింది, హాయిగా ఉంది, చేదుగా, కొన్నిసార్లు పుల్లగానూ అనిపించింది" అనే మాటలు వింటుంటాం. అందుకే దీనిని నేను 'జలరుచిశాస్త్రం' అంటాను." ఈ రుచి నా పాత రోజులను గుర్తుకు తెచ్చింది. " ఇది నాకు సెలవు రోజును గుర్తుకు తెస్తోంది.. ప్రతి ఏటా ప్రపంచం నలుమూలాల నుంచి అంటే భూటాన్ నుంచి ఈక్వెడార్ వరకు ఉన్న ఫైన్ వాటర్ ఉత్పత్తిదారులను ఒక చోట చేర్చి, ఇంటర్నేషనల్ టేస్టింగ్ కాంపిటీషన్‌ను ది ఫైన్ వాటర్ సొసైటీ నిర్వహిస్తుంటుంది.ఈ వార్షిక సమావేశాలకు మారుమూల ప్రాంతాలలో మంచినీటి వ్యాపారం చేసే కుటుంబాల నుంచి ఎక్కువమంది హాజరవుతుంటారు.


" మొదట్లో నీటిని రుచి చూడటమనే ఆలోచన నవ్వులాటగా అనిపించింది" అని ఫైన్ వాటర్ సొసైటీ, ఫైన్ వాటర్ అకాడమీ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ మైకేల్ మాస్చా తెలిపారు."ఇరవై ఏళ్ళ కిందట నేను మద్యం సేవించడం మానేసినప్పటి నుంచి ఈ మొత్తం ప్రక్రియ మొదలుపెట్టాను" అని ఆయన బీబీసీకి చెప్పారు."టేబుల్ పైన హఠాత్తుగా వైన్‌ను తొలగించడంతో, నేను చుట్టూ చూశాను. నాకక్కడ నేనంతకుముందు ఎప్పుడూ చూడని ఓ బాటిల్ కనిపించింది. కానీ అది మంచినీరు. వైన్ తాగే నా ఖరీదైన అలవాటును ఈ మంచినీటికి మార్చుకుందామని భావించాను" అని తెలిపారు.ఈఫైన్ వాటర్ కేవలం దాహం తీర్చడమే కాకుండా చాలా పనులు చేస్తుందని ఆయన నమ్ముతున్నారు. ప్రజలకు ఇదో అవకాశం. ఈ నీరు మీకో విలక్షణమైన అనుభూతిని ఇస్తుంది, దీనిని వైన్‌లా కాకుండా మీరు పిల్లలతో కలిసి కూడా ఆస్వాదించవచ్చు.ఇప్పుడు ఫైన్ వాటర్ కోసం డిమాండ్ పెరుగుతోందని డాక్టర్ మైకేల్ మాస్చా చెప్పారు.ఇది ఆరోగ్యపరమైన జీవనశైలి కలిగిన యువతరంలో ట్రెండ్‌గా మారుతుందని ఆయన నమ్ముతున్నారు.దీంతోపాటు ఈ అరుదైన, శుద్ధిచేయని మంచినీటిని పాత వైన్‌లాంటి కథతో మరింత తేలికగా మార్కెటింగ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.స్పెయిన్, అమెరికాలాంటి దేశాలలోని కొన్ని రెస్టారెంట్లు మెనూలో ఆహారపదార్థాలతోపాటు వివిధరకాలైన ఫైన్ వాటర్ ను కూడా చేర్చుతున్నాయి."అమెరికాలోని త్రీస్టార్ రెస్టారెంట్ కోసం ప్రస్తుతం వాటర్ మెనూ తయారుచేస్తున్నాం. జాగ్రత్తగా ఎంపిక చేసిన 12 నుంచి 15 రకాల మంచినీటిని, ఆహారంతోపాటు రెస్టారెంట్‌లోని మూడ్‌ని ప్రతిబింబించేలా అందించే ప్రయత్నిస్తున్నాం" అని డాక్టర్ మాస్చా తెలిపారు." మీరు చేపలు ఆహారంగా తీసుకుంటుంటే మీకు తక్కువ ఖనిజాలు ఉండే నీటిని సరఫరా చేస్తాం" అని చెప్పారు.డాక్టర్ మాస్చా సూపర్ లగ్జరీ ఇళ్లు, అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్స్ కూడా చేస్తున్నారు.మతమపరమైన కారణావల్ల మద్యాన్ని స్వీకరించని సంస్కృతులలో ఈ ఫైన్ వాటర్ చాలా ప్రసిద్ధి పొందింది. ప్రత్యేకించి పెళ్ళిళ్లలో ఖరీదైన షాంపైన్‌కు బదులుగా ఈ మంచినీటిని ఇవ్వడం ఓ ఉత్తమమైన ప్రత్యామ్నాయం అవుతుంది" అంటారు డాక్టర్ మాస్చా.కానీ దీనిపై విమర్శలు చేసేవారు కూడా లేకపోలేదు. %ఫొటో క్యాప్షన్,ఐక్యరాజ్య సమితి లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 202 కోట్లమందికి సురక్షితమైన నీరు అందడం లేదు.

ఇది అనైతికంప్రపంచంలో సరైన మంచినీరు దొరకక కొన్ని లక్షల మంది ప్రజలు అల్లాడుతుంటే, అత్యంత అవసరమైన మౌలిక వస్తువును చాలామంది సొమ్ము చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నారని విమర్శకులు అంటున్నారు.ఐక్యరాజ్య సమితి లెక్కల ప్రకారం 2022లో 202 కోట్లమంది ప్రజలకు రక్షిత మంచినీటి కొరత ఉంది.70.3 కోట్లమందికి కనీస మంచినీటి సౌకర్యం లేదు.తాగునీరులో ఎటువంటి తేడాలుండవని, నీరు నీరేనని, అది కుళాయి నీరా, సీసాలో నీరా, లేదంటే ఇప్పుడు పిలుస్తున్న ఈ ఫైన్ వాటరా అనేదాంట్లో తేడా ఏమీ ఉండదని, కేవలం ధరలోనే తేడా అని కొంతమంది విమర్శకులు చెబుతున్నమాట.అయితే ఏ తరహా బాటిల్ నీరైనా భూమికి నష్టం కలిగించేవేనని పర్యావరణవేత్తలు చెబుతున్నారు.అవి కేవలం భూమిని నింపేయడానికి తప్ప ఎందుకు పనికిరావని చెబుతున్నారు.లక్షలాదిమంది ప్రజలు సరైన మంచినీరు అందక అల్లాడుతుంటే ఓ బాటిల్ వాటర్ కోసం వందలాది డాలర్లు ఖర్చు చేయడం అనైతికమని లండన్‌లోని గ్రీషమ్ కళాశాల ప్రొఫెసర్ కరోలిన్ రాబర్ట్స్ చెప్పారు."

ఇది మీరు ఎవరితోనైనా కలిసి డిన్నర్‌కు వెళ్ళినప్పుడు మీ జేబు ఖాళీచేయించడానికి తప్ప దేనికి పనికిరాదు. మీరు అంటార్కిటానో, లేదంటే హవాయిలోని ఎక్కడినుంచో వచ్చిన ఈ ఖరీదైన మంచినీటి సీసాకు డబ్బులు చెల్లిస్తానని చెపితే, మీతోపాటు వచ్చినవారు దానిని గొప్పగా చూడొచ్చు. కానీ వాస్తవంలో దీనివల్ల ఎవరికి ఎటువంటి ప్రయోజనం కలగదు. ఇది కేవలం డబ్బకు సంబంధించిన విషయం అంతే" అని ఆమె బీబీసీకి చెప్పారు.

అలాగే ఈ నీటిని నిల్వ చేయడానికి ఉపయోగించే ప్లాస్టిక్ బాటిళ్ళు, లేదంటే గాజుగ్లాసుల వలన కూడా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆమె తెలిపారు."ఇది కేవలం డబ్బుకు సంబంధించిన విషయమే కాదు. దీనివల్ల పర్యావరణానికి కూడా నష్టం కలుగుతోంది" అని తెలిపారు. %ఫొటో క్యాప్షన్,సముద్రాలు, నదులు, చెరువులలో ప్రతిరోజూ 2వేల చెత్తట్రక్కులకు సమానమైన ప్లాస్టిక్‌వ్యర్థాలను పడేస్తున్నట్టు ఐక్యరాజ్య సమితి చెబుతోంది.అయితే డాక్టర్ మాస్చా వాదన మరోలా ఉంది. ఈ లగ్జరీవాటర్ కేవలం సంపన్నుల కోసమే కాదని, రెండు డాలర్లకు లభించే ఇతర రకాలైన నీరు కూడా లభిస్తుందని చెప్పారు.సహజమైన ఫైన్ వాటర్ , శుద్ధి చేసిన నీటి మధ్య వ్యత్యాసాల గురించి కూడా ఆయన మాట్లాడారు. పర్యావరణానికి ఏది ఎక్కువ నష్టం కలిగిస్తోందని ప్రశ్నించారు. "మన్నిక కోణంలోంచి మాట్లాడినప్పుడు శుద్ధిచేసిన కుళాయి నీరు ప్లాస్టిక్ బాటిల్‌లో పోయడంలో అర్థం లేదు. మీరు మీ ఎస్‌యువీని వేసుకుని సూపర్ మార్కెట్‌కు వెళతారు.ప్లాస్టిక్ బాటిళ్ళు ఇంటికి తెస్తారు. వాటిని తాగుతారు. తరువాత అవి దండగని బయటపడేస్తారు"దాహం తీరేందుకు శుద్ధి చేసిన నీరు తాగడం కంటే కుళాయి నీరు తాగడమే ఉత్తమమంటారు ఆయన."కుళాయినీరు తాగొచ్చనే విషయం మనం తరచూ మరిచిపోతుంటాం. నిజానికి ఈ అవకాశం ప్రపంచంలో చాలామందికి లేదు" అని ఆయన ముగించారు.


# పాక్‌కు అనుకూలంగా మరో నిర్ణయం తీసుకున్న బంగ్లా ప్రభుత్వం



భారత్‌తో కుస్తీ.. పాక్‌తో దోస్తీ.. అవును బంగ్లాదేశ్ వైఖరి మారింది. పాక్‌తో స్నేహాన్ని బలపరుచుకుంటుంది. ఒకప్పుడు పాకిస్థాన్ చెర నుంచి విడిపోవడానికి యుద్ధమే చేసిన బంగ్లాదేశ్.. ఇప్పుడు అదే పాకిస్థాన్ స్నేహం కోసం ఉవ్విళ్లూరుతోంది. ఈ క్రమంలో పాక్‌కు అనుకూలంగా మరో నిర్ణయం తీసుకుంది బంగ్లా ప్రభుత్వం. ఆ వివరాలు తెలుసుకుందాం పదండి...%షేక్ హసీనా పదవి కోల్పోయిన తర్వాత బంగ్లాదేశ్ ప్రాధాన్యతలు మారిపోయాయి. విదేశాంగ విధానంలో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇంతకాలం భారత్‌తో స్నేహపూర్వక వైఖరితో ఉండే బంగ్లాదేశ్, ఇప్పుడు శత్రువుగా భావిస్తూ పాకిస్థాన్ పంచన చేరుతోంది. ఈ క్రమంలోనే ఇరుదేశాలల మధ్య వాణిజ్య సంబంధాలను క్రమంగా పెంచుకుంటున్నాయి. పాకిస్థాన్ దోస్తీ కోసం ఎంత చేయాలో, ఏమేం చేయాలో అంతా చేస్తోంది. తాజాగా ఆ దేశంతో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు వీసా ప్రక్రియను యూనస్ సర్కారు మరింత సులభతరం చేశారు. పాకిస్థాన్ రాయబారులు, ఉన్నతాధికారులకు వీసాలు జారీ చేసే సమయంలో ఢాకా నుంచి ప్రత్యేక క్లియరెన్స్ అవసరం ఉండేది. ఇప్పుడు ఆ క్లియరెన్స్‌లు ఏవీ అవసరం లేకుండా నేరుగా వీసాలు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నట్లు పాకిస్థాన్‌లోని బంగ్లాదేశ్ హైకమిషనర్ ఇక్బాల్ హుస్సేన్.. లాహోర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వ్యాపార వర్గాలకు వెల్లడించారు.పాకిస్థాన్‌తో సత్సంబంధాల కోసం యూనస్ సర్కారు చర్యలు తీసుకుంటున్నట్లు ఇక్బాల్ తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని, పెట్టుబడులను మరింతగా పెంచేందుకు ఈ తరహా నిర్ణయాలు తీసుకొంటున్నారని చెప్పుకొచ్చారు. మరోవైపు 53 ఏళ్లలో తొలిసారి గత నెల పాక్ నుంచి నేరుగా బంగ్లాకు కార్గో షిప్, సరకు రవాణా నౌకలు చేరుకున్నాయి. షేక్ హసీనా సర్కారు ఉన్న సమయంలో పాక్ నుంచి వచ్చే కార్గో షిప్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్న నిబంధన ఉండేది. కానీ ఇప్పుడు ఆ నిబంధనను తొలగించింది యూనస్ సర్కారు. దీని వల్ల కార్గో తరలింపు సులభమైంది. అయితే సరకు రవాణా ముసుగులో ఈశాన్య రాష్ట్రాల్లోని వేర్పాటు గ్రూపులకు ఆయుధాలు అందొచ్చని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.మరోవైపు రెండు దేశాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మకు సమన్లు పంపింది. సరిహద్దు ప్రాంతంలో భారత సైన్యం కాల్పులు జరిపిందని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ ఘటన తర్వాత సరిహద్దులో ఇరు దేశాల మధ్య సంబంధాల్లో ఉద్రిక్తత నెలకొంది.

## మీకు నచ్చిన టైమ్‌లో ఉద్యోగం చేసే పద్ధతి ఎలా ఉంటుంది... 'క్రోనో వర్కింగ్' అంటే ఏంటి?







పని విషయానికి వస్తే స్కిన్నర్ ప్రతి రోజూ 11 గంటల ప్రాంతంలో ల్యాప్‌టాప్ తెరిచి ఈమెయిల్స్ చెక్ చేస్తారు. ఆ తర్వాత, లండన్‌లో ఒక జిమ్‌లో మధ్యాహ్నం లేదా సాయంత్రం షిఫ్టులలో వర్క్ అవుట్ క్లాస్‌లకు హాజరవుతారు. రాత్రి గంటల తర్వాత ఆఫీసు ప్రాజెక్టు గురించి లోతుగా అధ్యయనం చేయడం ప్రారంభిస్తారు.ఈ సమయంలో ప్రజలంతా దాదాపు తమ పనులను ముగించుకుని కాస్త రిలాక్స్ అవుతుంటారు.23 ఏళ్ల స్కిన్నర్ తనను రాత్రి గుడ్లగూబగా వర్ణించుకుంటారు. గత కొన్నేళ్లుగా ఆమె ఇలా పలు విభాగాల్లో పనిచేశారు.%"వినడానికి కాస్త వింతగా అనిపించవచ్చు. కానీ, రాత్రి 8, 9, 10 గంటల సమయంలోనే నాకు ఏకాగ్రత లభిస్తుంది. దీంతో, ఆ సమయంలో నేను బాగా పనిచేయగలుగుతాను" అని స్కిన్నర్ చెప్పారు.కరోనా తర్వాత, తమకు నచ్చిన సమయాల్లో పనిచేసుకోగలిగే వారి సంఖ్య పెరుగుతోంది. అందుకే, స్కిన్నర్ లాగా చాలా మంది తమకు నచ్చిన సమయాల్లో లేదా వారి షెడ్యూల్‌కు అనుగుణంగా పనిచేయాలనుకుంటున్నారు.పనిలో మరింత ఉత్పాదకత కోసం పని గంటలను తమకు నచ్చిన విధంగా మార్చాలని చాలా మంది ప్రస్తుతం కంపెనీలపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీన్నే ఇప్పుడు 'క్రోనోవర్కింగ్' అని పిలుస్తున్నారు.స్థిరమైన పని వేళల్లో పనిచేయడానికి బదులు వారి క్రోనోటైప్‌కు అనుకూలంగా ఉద్యోగులు పని గంటలను ఎంపిక చేసుకోవడాన్నే 'క్రోనోవర్కింగ్' అంటారు.

క్రోనోటైప్ అంటే ఒక వ్యక్తి శరీరం సాధారణంగా నిద్రను కోరుకునే సమయం.నాలుగు రకాల క్రోనోటైప్‌లు ఉంటాయని అమెరికా సైకియాట్రిస్ట్, నిద్రా వైద్యులు మైఖేల్ బ్రూస్ చెప్పారు.

55 శాతం మంది ఉద్యోగులు రోజు మధ్యలో అంటే పొద్దున 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎక్కువ ఉత్పాదకతను అందించగలమని భావిస్తున్నారు.15 శాతం మంది ఉద్యోగులు తెల్లవారుజాముల్లో, మరో 15 శాతం మంది రాత్రివేళల్లో పనిచేసేందుకు ఇష్టపడుతున్నారు. 10 శాతం ఉద్యోగులు రోజులో ఎప్పుడైనా పనిచేయగలుగుతామని అంటున్నారు.పని గంటల్లో ప్రజల ఎంపికల్లో తేడాలున్నప్పటికీ, పొద్దున 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్ణీత పని సమయంగా ఉంటున్నాయి. ఇది సంప్రదాయ ఎనిమిది గంటల పనివేళలు.ఈ పని గంటలను 1800ల్లో అమెరికా కార్మిక సంఘాలు నిర్ణయించాయి.ఫలితంగా చాలా మంది ఉద్యోగులు వారికి నచ్చిన లేదా ఎక్కువ ఉత్పాదకత ఇచ్చే సమయాల్లో కాకుండా ఈ స్థిరమైన పని వేళల్లో బలవంతంగా వర్క్ చేయాల్సి వస్తుంది.జనవరిలో అమెరికాలో ఒక చిన్న అధ్యయనం చేపట్టారు. ఈ అధ్యయనంలో 1,500 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వీరిలో 94 శాతం మంది తమకు ఇలా జరుగుతున్నట్లు చెప్పారు.77 శాతం ఉద్యోగులు నిర్దిష్ట పని గంటలు వారి పనితీరుపై ప్రభావం చూపుతున్నట్లు తెలిపారు. వీరిలో సగం మంది ఉద్యోగులు పనిచేసే సమయాల్లో నిద్రపోతున్నట్లు తెలిపారు.

తమ ఎనర్జీ లెవల్స్‌ను పెంచుకునేందుకు 42 శాతం మంది ఉద్యోగులు ఆ సమయంలో కెఫేన్‌ను తాగుతున్నారు. ఒత్తిడిని పోగొట్టుకునే విధానాలను ఉద్యోగులు అనుసరిస్తున్నారు.క్రోనోవర్కింగ్ సరికొత్త విధానం కాదు. కానీ, కరోనా మహమ్మారి తర్వాత ఇంటి నుంచే పనిచేయడం లేదా హైబ్రిడ్ వర్కింగ్ ట్రెండ్ పెరగడంతో, క్రోనోవర్కింగ్ మరింత ఆకర్షణీయంగా మారిందని బ్రస్సెల్స్‌లోని వ్లెరిచ్ బిజినెస్ స్కూల్ హెచ్‌ఆర్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ డిర్క్ బయెన్స్ చెప్పారు."మాకు తెలుసు మేమెప్పుడూ బాగా పనిచేయగలమో. దాని నుంచి ఎంత ఎక్కువ ఉత్పాదకత తీసుకురావాలో" అని బయెన్స్ చెప్పారు.ఉద్యోగులకు, ముఖ్యంగా యువ ఉద్యోగులు ఉన్నప్పుడు పని విధానం మరింత అర్థవంతంగా ఉండాలి. అప్పుడే మెరుగైన పనిని పొందుతామని అన్నారు బయెన్స్. క్రోనోవర్కింగ్ వల్ల కంపెనీలకు కూడా ప్రయోజనమని తెలిపారు.ఉద్యోగులు బాగా పనిచేయగలుగుతామని భావించినప్పుడు వారికి పనిచేసుకునేందుకు అనుమతిస్తే, వారి పనితీరు పెరుగుతుందని బయెన్స్ చెప్పారు.అదేవిధంగా, కంపెనీని వదిలిపెట్టి వెళ్లే ఉద్యోగుల సంఖ్య తగ్గుతుందన్నారు. ఉద్యోగులు కోరుకున్న సమయాల్లో మేనేజర్ పనిచేసేందుకు అనుమతిస్తే, దీర్ఘకాలం పాటు ఆ కంపెనీలోనే ఉండేందుకు వారు ఇష్టపడతారని తెలిపారు.కానీ, ఈ విధానం ప్రతి దగ్గరా ఇంకా పాపులర్ కాలేదు. చాలా కంపెనీలు ఈ విధానాన్ని వాటికి సౌకర్యవంతంగా భావించడం లేదు. చాలా ప్రాంతాల్లో ఈ పని విధానం అనువైనదిగా కూడా లేదు. వినియోగదారులకు సంబంధించిన వ్యాపారాల్లో, అవుట్‌సోర్సింగ్ కంపెనీల్లో లేదా స్టాక్ మార్కెట్లో ఇది సరిపోదు.అయితే, ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు కొన్ని కంపెనీలు వెనుకాడటం లేదు.లండన్‌కు చెందిన ఉపాధి సంస్థ ఫ్లెక్సా ఈ పని విధానాన్ని అవలంభిస్తోంది. ఉద్యోగులందరూ నిర్దేశించిన వర్క్ షెడ్యూల్‌కేమీ కట్టుబడి ఉండాల్సి లేదని కంపెనీ చెబుతోంది.ఎప్పుడు ఉద్యోగులు ఎక్కువ ఉత్పాదకత ఇవ్వనున్నారో ఆ సమయంలో స్వేచ్ఛగా పనిచేసుకోవచ్చని సీఈఓ మోలీ జాన్సన్ జోన్స్ చెప్పారు.కొందరు 7.30కే లాగిన్ అవుతారు. కొందరు ఉదయం 11 అయినా లాగిన్ కారు. కానీ, రాత్రిపూట వారు బాగా పనిచేయగలుగుతారు.రిమోట్ ఆర్గనైజేషన్లకు ఇది సరైన ఎంపిక అని చెప్పారు. ఒకే సమయంలో ఉద్యోగులందరూ కలిసి పనిచేయాలనే అవసరం లేదన్నారు.పిల్లలను చూసుకోవాలని లేదా ఇతర బాధ్యతలు నిర్వహిస్తున్న తల్లిదండ్రులకు ఇలాంటి ఫ్లెక్సిబుల్ వర్క్ షెడ్యూల్(అనువైన పని గంటలు) చాలా ప్రయోజనకరమని చెప్పారు.ఈ బాధ్యతులున్న వారు 9 నుంచి 5 గంటల ఉద్యోగానికి కట్టుబడి ఉండటం కష్టమని మోలీ జాన్సన్ తెలిపారు.కానీ, క్రోనోవర్కింగ్‌లో కూడా కొన్ని సవాళ్లు ఎదురు కావొచ్చని బయెన్స్ చెప్పారు.నచ్చిన సమయంలో పనిచేసుకునే వెసులుబాటు ఉన్నప్పటికీ, సమావేశాల కోసం లేదా ఇతర కార్యకలాపాల కోసమైనా అందరూ కలిసి పనిచేయాల్సి ఉంటుంది. ఎందుకంటే, కొన్ని ప్రాజెక్టులపై ఉద్యోగులు కలిసి పనిచేయాలి.ప్రతి ఒక్కరి పని గంటల గురించి టీమ్‌లోని ఇతర సభ్యులకు తెలియాల్సి ఉంటుంది. లేకపోతే, ఉద్యోగులు బాగా పనిచేస్తున్నారా లేదా అన్నది మేనేజర్లకు తెలియడం కష్టం కావొచ్చు.అయితే, క్రోనోవర్కింగ్‌ను అనుసరించాలనుకుంటున్న కంపెనీలు ఈ విషయాల్లో ఉన్న ఇబ్బందులపై పరిష్కారాలను కనుగొని ముందుకు వెళ్లొచ్చు.

ఉదాహరణకు, ఫ్లెక్సాలోని ఉద్యోగులందరూ క్రిటికల్ అవర్స్‌ల్లో(కీలకమైన సమయాల్లో) అంటే 11.00 నుంచి 15.00 మధ్యలో తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో ఉండాలి. అందరూ కలిసి తమ పనిని పూర్తి చేసుకునేందుకు ఈ సమయాలు పని చేస్తాయి.మీటింగ్‌లను రికార్డు చేసేందుకు ఇతర కంపెనీలు సాఫ్ట్‌వేర్‌ను వాడవచ్చు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా ఇతర ఉద్యోగులకు మీటింగ్‌లను షేర్ చేయొచ్చు.ఈ విధానంలో సవాళ్లను మించి ప్రయోజనాలు ఉన్నాయని జాన్సన్ జోన్స్ చెప్పారు. "మీకు ఎక్కువ మంది వర్క్ ఫ్రమ్ ఉద్యోగులు దొరుకుతారు. ఏ సమయంలోనైనా వారు పనిచేయగలుగుతారు" అని తెలిపారు."కొందరు ఉద్యోగులు ఉదయం పూట పనిచేస్తారు.

# ఆసియాలో రెండో అతిపెద్ద ఇస్కాన్ ఆలయం.. ఎక్కడ నిర్మించారంటే..?

మహారాష్ట్రలోని నవీ ముంబైలోని ఖర్ఘర్‌లో గత 12 సంవత్సరాలుగా నిర్మిస్తున్న ఇస్కాన్ ఆలయం ఎట్టకేలకు పూర్తి అయింది. మొత్తం 9 ఎకరాలలో విస్తరించి ఉన్న ఇస్కాన్ దేవాలయం ఇది ఆసియాలోనే రెండవ అతిపెద్ద ఇస్కాన్ టెంపుల్. జనవరి 15న ప్రధాని మోడీ ఈ ఆలయాన్ని ప్రారంభించనున్నారు. ఈ రోజు ఈ ఆలయం గురించి వివరాలను తెలుసుకుందాం..%మహారాష్ట్రలో నవీ ముంబైలోని ఖర్ఘర్‌లో నిర్మిస్తున్న ఇస్కాన్ ఆలయ నిర్మాణం సంపూర్ణంగా పూర్తి అయింది. ఈ ఆలయం ఆసియాలోనే రెండో అతి పెద్ద ఇస్కాన్ ఆలయం. ఇది శ్రీకృష్ణునికి అంకితం చేయబడిన ఆలయం. దీనికి శ్రీ శ్రీ రాధా మదన్ మోహన్ జీ ఆలయం అనే పేరు పెట్టారు. ఇది 9 ఎకరాలలో నిర్మాణం జరుపుకుంది. రెండో అతిపెద్ద ఇస్కాన్ ఆలయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు.

ఈ ఆలయ ప్రారంభోత్సవాలు జనవరి 9 నుంచే ప్రారంభమయ్యాయి.. ఈ ఉత్సవాలు జనవరి 15 న వరకూ జరుగనున్నాయి. ప్రధాని మోదీ ఈ నెల 15న ప్రారంభించనున్నారు. ఆలయ ప్రారంభోత్సవానికి ముందు ఒక వారం రోజుల పాటు ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు, యాగం వంటివి నిర్వహిస్తున్నారు. ఆలయ ట్రస్టీ, ప్రధాన వైద్యుడు సూరదాస్ ప్రభు మాట్లాడుతూ ఈ ఆలయాన్ని ప్రారంభించడంతో పాటు సాంస్కృతిక కేంద్రం, వేద మ్యూజియానికి కూడా ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ప్రారంభోత్సవానికి ముందు ఈ ఆలయం ప్రత్యేకతలు ఏమిటో తెలుసుకుందాం..

మహారాష్ట్రలోని నవీ ముంబైలోని ఖర్ఘర్‌లోని సెక్టార్ 23లో ఉన్న ఈ ఆలయాన్ని నిర్మించడానికి మొత్తం 12 సంవత్సరాలు పట్టింది. ఈ గొప్ప దేవాలయం తెలుపు, గోధుమ రంగు ఉన్న ప్రత్యేక పాల రాళ్లతో నిర్మించబడింది. ప్రధాని మోడీ గతంలో 2024 అక్టోబర్ 12న ఆలయాన్ని సందర్శించారు. పాలరాతితో నిర్మించిన ఈ ఆలయాన్ని 200 కోట్ల రూపాయలతో నిర్మించారు. జనవరి 15న ప్రధాని మోడీ ప్రారంభించనున్న ఈ ఆలయంలో శ్రీ కృష్ణుడి జన్మ రహస్యం, శ్రీ కృష్ణుడి లీలలకు సంబంధించిన 3డీ చిత్రాలతో ఆలయ ఆస్థానం అలంకరించబడింది.

అదే సమయంలో ఈ ఆలయ ప్రధాన ద్వారాలకు ఉన్న తలపులను కిలోల వందల వెండితో తయారు చేశారు. ఈ తలపులపై దశావతార శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. అంతేకాదు శంఖు, చక్రం, జెండా వంటి బొమ్మలు బంగారంతో చెక్కబడి ఉన్నాయి. గ్లోరీ ఆఫ్ మహారాష్ట్ర ప్రాజెక్ట్ కింద ఈ ఆలయం నిర్మించబడింది. ఇస్కాన్





ఆలయ వ్యవస్థాపకుడు శ్రీల ప్రభు పాద స్వామి మూడు విగ్రహాల స్మారక చిహ్నం.. దేశ విదేశాల నుంచి ప్రభు పాద స్వామి అనుచరులు దేశ, విదేశాల నుంచి విగ్రహాలు, ఫోటోలను, పుస్తకాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇస్కాన్‌కు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800 దేవాలయాలు ఉన్నాయి,. అయితే నవీ ముంబైలోని ఈ ఆలయంలో ఇస్కాన్ వ్యవస్థాపకుడు ప్రభు పాదుడి స్మారక చిహ్నం నిర్మించారు.

దశావతార దేవాలయం ముందు ఒక పెద్ద తోట ఉంది. ఇందులో ఫౌంటైన్లు , చాలా అందమైన లైటింగ్ ఉన్నాయి.

ప్రధాన ఆలయం, దీని పైకప్పులపై ఉన్న కళాఖండాలు తెలుపు, బంగారం, గులాబీ రంగులలో అలంకరించారు.

అంతర్జాతీయ అతిథి గృహం

బోట్ ఫెస్టివల్ కోసం పెద్ద చెరువు

వేద విద్యా కళాశాల లైబ్రరీ

జెయింట్ ప్రసాదం హాలు


ఆయుర్వేద హీలింగ్ సెంటర్, ఇక్కడ ఆయుర్వేదం, యోగాభ్యాసం, మంత్ర సాధన మొదలైనవి నిర్వహించనున్నారు.

స్వచ్ఛమైన శాఖాహార రెస్టారెంట్, ఇక్కడ శ్రీకృష్ణుడికి ఇష్టమైన వంటకాలు వడ్డించనున్నారు. ఈ ఆలయంలో 3 వేల మంది భక్తులు ఒక్కసారే కూర్చునేలా ఏర్పాట్లు చేశారు. ఈ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీతో పాటు రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే, అజిత్ పవార్ కూడా హాజరుకానున్నారు. ఈ ఆలయ ధర్మకర్త, ప్రధాన వైద్యుడు సూరదాస్ ప్రభు, నవీ ముంబై ప్రాంతంలో ఈ ఆలయం ఆధ్యాత్మికతకు కొత్త కేంద్రంగా ఆవిర్భవించనుందని చెప్పారు. ప్రధాని రాకతో తనకు మరింత బలం వచ్చిందని..అన్నారు. ఈ ఆలయానికి భగవంతుని పై భక్తీ, ఆశ్రయం పొందేందుకు మాత్రమే భక్తులు వస్తారు. కలత చెందిన మనస్సుకి శాంతి ప్రసాదించమంటూ కృష్ణుడి కోరుకుంటారు. బంగ్లాదేశ్‌లోని ఇస్కాన్ ఆలయంపై జరిగిన పిరికిపంద దాడిని ఖండిస్తున్నట్లు సూరదాస్ మహరాజ్ తెలిపారు. బంగ్లాదేశ్‌కు సంబంధించి భారత ప్రభుత్వ విధానాలను కూడా ఆయన సమర్థించారు.

# ఆమ్ ఆద్మీనా.. కాంగ్రెస్ పార్టీయా.. ఉద్ధవ్ సేన మద్దతు ఎవరికి?

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పార్టీలు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అధికార ఆమ్ ఆద్మీ పార్టీకే తాము మద్దతు ఇస్తున్నట్లు ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీలైన తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీలు ఇది వరకే ప్రకటించాయి. కాంగ్రెస్ పార్టీని కాదని ఆ పార్టీలు ఆప్ వైపు నిలబడటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు శివసేన (ఉద్ధవ్ వర్గం) కాంగ్రెస్ పార్టీ వైపు నిలబడాలా? ఆప్‌నకు మద్దతు ఇవ్వాలా? అన్నది తేల్చుకోలేకపోతోంది.: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని విపక్ష కూటమి ) పార్టీలు ఎవరికివారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే సమాజ్‌వాదీ పార్టీ (%ఎస్పా%), తృణమూల్ కాంగ్రెస్ (%టీఎం%) పార్టీలు నిర్మొహమాటంగా కాంగ్రెస్‌ను కాదని తమ మద్దతు ఆమ్ ఆద్మీ పార్టీ (%ఆప్%)కే అంటూ తేల్చి చెప్పేశాయి. శివసేన (ఉద్ధవ్ వర్గం) పార్టీ ఎటూ తేల్చుకోలేని సందిగ్ధావస్తను ఎదుర్కొంటోంది. అటు కాంగ్రెస్‌ను కాదనలేక, ఇటు ఆప్‌కు నో చెప్పలేక.. మధ్యేమార్గంగా ఈ రెండు పార్టీలూ కలిసి పోటీ చేయాలని సూచిస్తోంది. ఉమ్మడి ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ (%బీజేపీ%)ని ఓడించే క్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కలిసి పోటీ చేసి ఐక్యతను చాటిన విపక్ష కూటమి పార్టీలు.. రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఆ ఐక్యతను చాటలేకపోతున్నాయి. ముఖ్యంగా కూటమి సారథి కాంగ్రెస్ పార్టీపై దాని మిత్రపక్షాల్లో అసహనం, అసంతృప్తి నెలకొంది. అందుకు కాంగ్రెస్ పార్టీ తీరు, వ్యవహారశైలే కారణమని ఆయా పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఉదాహరణకు ఢిల్లీలో ఒక్క అసెంబ్లీ, పార్లమెంట్ సీటు గెలుచుకోలేకపోయిన కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ఉన్న 7 సీట్లలో ఏకంగా 3 సీట్లను కాంగ్రెస్ పార్టీకి కేటాయించి ఆమ్ ఆద్మీ పార్టీ తన ఉదార స్వభావాన్ని చాటుకుంటే.. పొరుగునే ఉన్న హర్యానా రాష్ట్రానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ (%ఆప్%)ను దరిచేర్చుకోకుండా కాంగ్రెస్ తన కుటిల నీతిని ప్రదర్శించింది. రాజకీయ ప్రత్యర్థిని ఒంటరిగా ఢీకొట్టలేనప్పుడు భావసారూప్యత కల్గిన పార్టీలతో జట్టుకట్టడం, ఒంటరిగా ఎదుర్కోగలం అనుకున్నప్పుడు దూరం చేయడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదు. అందుకే.. విపక్ష కూటమికి నేతృత్వం వహించే పార్టీనే కాదని ఎస్పీ, టీఎంసీ వంటి పార్టీలు ఆమ్ ఆద్మీ పార్టీకి బహిరంగంగా మద్దతు ప్రకటించాయి.

దేశ రాజధాని ఢిల్లీలో శతాబ్దాలుగా అక్కడే పుట్టిపెరిగినవారితో పాటు దేశంలోని నలుమూలల నుంచి వచ్చి స్థిరపడినవారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారిలో తూర్పు యూపీ, బిహార్, జార[illegible]ండ్ ప్రాంతాలతో కూడిన పూర్వాంచల్ ప్రాంత వాసుల సంఖ్య ఎక్కువ. అలాగే రెండు మహారాష్ట్ర, బెంగాల్, రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఓటర్లు కూడా గణనీయమైన సంఖ్యలోనే ఉన్నారు. వారంతా తమ తమ రాష్ట్రాల్లో ఏదో ఒక ప్రాంతీయ పార్టీకి మద్దతుదారులుగా ఉంటారు. ఢిల్లీలో ఆ పార్టీలు లేవు కాబట్టి జాతీయ పార్టీల్లో తమకు నచ్చిన పార్టీని



ఎంచుకుంటూ ఉంటారు. ఒకవేళ తాము ఇష్టపడే పార్టీ ఢిల్లీలో ఏ పార్టీకి మద్దతు ప్రకటిస్తే.. ఆ పార్టీకి ఓటేసే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. అందుకే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రాంతీయ పార్టీల మద్దతు ఎంతో కొంత ఓటుబ్యాంకును ప్రభావితం చేసి ప్రయోజనం కల్పిస్తుంది. సమాజ్‌వాదీ మద్దతు కారణంగా ఢిల్లీలో నివసించే యూపీకి చెందిన ప్రజలు ప్రభావితమై ఆమ్ ఆద్మీ పార్టీ పక్షాన నిలబడే అవకాశం ఉంటుంది. అలాగే ఢిల్లీలో నివసించే బెంగాలీ ఓటర్లను తృణమూల్ కాంగ్రెస్ చాలా వరకు ప్రభావితం చేయగల్గుతుంది. ఢిల్లీలో మహారాష్ట్ర వాసులు కూడా పెద్ద సంఖ్యలోనే ఉండగా.. అందులో శివసేన (ఉద్ధవ్ వర్గం) మద్దతుదారులైన ఓటర్లను ఎటువైపు దారిమళ్లించాలన్న విషయంపై మల్లగుల్లాలు పడుతోంది. స్థానికేతర రాజకీయ పార్టీలు తమ ఓటర్లు ఉన్నారు కదా అని తమది కాని రాష్ట్రంలో పోటీ చేసినా ప్రయోజనం ఉండదు. వ్యక్తిగతంగా విశేష ప్రజాదరణ కల్గిన నేత ఉంటే తప్ప గెలిచే అవకాశాలు కూడా ఉండవు. అందుకే తమతో భావసారూప్యత కలిగిన పార్టీలకు మద్దతు ప్రకటిస్తూ ఉంటాయి. అవసరమైతే ప్రచారం కూడా చేస్తుంటాయి. ఆప్ తరపున ప్రచారం చేసేందుకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సభలు నిర్వహించేందుకు కూడా సిద్ధమయ్యారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో భాగస్వాములుగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు బీజేపీ తరపున ప్రచారం చేసిన విషయం తెలిసిందే. గతంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రచారం చేయగా.. ఈసారి కూడా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ వంటి నేతలు సీఎం, డిప్యూటీ సీఎం హోదాల్లో వచ్చి మరీ ప్రచారం చేసే అవకాశాలు లేకపోలేదు.దని ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతిచ్చే పరిస్థితి శివసేన (ఉద్ధవ్ వర్గం) పార్టీలో కనిపించడం లేదు. అందుకే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేయాలని సూచిస్తోంది. శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ ఢిల్లీ ఎన్నికల్లో ఎవరికి మద్దతివ్వాలన్న అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, రెండు పార్టీలను కలిసి పోటీ చేయాలని మాత్రం చెబుతున్నామని అన్నారు. ఢిల్లీలో ఆప్ పెద్ద పార్టీగా ఉందని, కానీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పెద్ద పార్టీ అని గుర్తుచేశారు. అయితే రెండు పార్టీలూ తమకు మిత్రులేనని వ్యాఖ్యానించారు. తమ శత్రువు బీజేపీ మాత్రమేనని, కాంగ్రెస్, ఆప్ కాదని రౌత్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బలమైన బీజేపీని ఎదుర్కొనేందుకు మాత్రమే విపక్ష కూటమి ఏర్పడిందని, మిగిలిన ఎన్నికలు స్థానిక అంశాల ఆధారంగా జరుగుతాయని ఆయన సూత్రీకరించారు. రౌత్ సూచన ఇలా ఉంటే.. ఢిల్లీలో ఆప్, కాంగ్రెస్ పార్టీలు కత్తులు దూసుకుంటున్నాయి. ఆప్ ప్రభుత్వ పదేళ్ల పాలనను 'దుష్పరిపాలన'గా అభివర్ణిస్తూ ఢిల్లీ కాంగ్రెస్ నేతలు టార్గెట్ చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం అరవింద్ కేజ్రీవాల్‌ను 'దేశ వ్యతిరేకి' అని కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ వ్యాఖ్యానించారు. మాకెన్ ఈ ప్రకటనపై క్షమాపణలు చెప్పాలంటూ ఆమ్ ఆద్మీ పార్టీ అల్టిమేటం ఇచ్చింది. ఈ పరిస్థితుల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేయాలన్న శివసేన (ఉద్ధవ్ వర్గం) సూచన పూర్తిగా నిష్ఫలం, నిష్ప్రయోజనం.కాగా ఢిల్లీ అసెంబ్లీలో అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోరు నెలకొంటోంది. మూడు పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయం కోసం శర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది.

## ప్రధాని మోదీ యూట్యూబ్ సంపాదన ఎంతో తెల్సా.. ఎన్ని కోట్లంటే.?



ప్రధాని నరేంద్ర మోదీకి సోషల్ మీడియాలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. సామాన్యుల దగ్గర నుంచి సెలబ్రిటీల వరకు అందరికీ నచ్చిన.. మెచ్చిన రాజకీయ నేత ప్రధాని మోదీ. అలాగే ప్రధానికి ఓ అధికారిక యూట్యూబ్ ఛానెల్ ఉంది. దానికి ఆదాయం ఎంతంటే..అటు రాజకీయాల్లో.. ఇటు ఇంటర్నెట్‌లో.. ప్రధాని నరేంద్ర మోదీ ఫ్యాన్ ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. పాలిటిక్స్‌లో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఆయన సోషల్ మీడియాలో ఒక్క పోస్ట్ పెట్టారంటే చాలు.. కోట్లలో లైకులు, షేర్లు, కామెంట్స్ వచ్చిపడతాయి. క్షణాల్లో వైరల్‌గా మారుతుంది. ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్‌లో 20 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబార్లు ఉన్న రాజకీయ నేతగా ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారు. ఆయనకంటూ అధికారిక యూట్యూబ్ ఛానెల్ ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో ఆయన చేపట్టే అన్ని ప్రారంభోత్సవాలు, అధికారిక కార్యక్రమాలు, ఇంటర్వ్యూలు ప్రసారమవుతాయి. మరి ఈ ఛానెల్‌కు ఎంతమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఎంత ఆదాయం వస్తుందో తెలిస్తే షాక్ అవుతారు.ప్రధాని మోదీకి ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాతో సహా వివిధ సోషల్ మీడియాలో ప్లాట్‌ఫామ్స్‌లో అకౌంట్లు ఉన్నాయి. అదేవిధంగా ఆయనకు ఓ అధికారిక యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. ఈ ఛానల్ 2007 అక్టోబర్ 26వ తేదీన ప్రారంభించారు. ఈ ఛానెల్‌కు 26 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉండగా.. ఇప్పటివరకు 29,272 వీడియోలు పోస్ట్ అయ్యాయి. ఇక ఆ వీడియోలకు మొత్తం 636 కోట్లకు పైగా వ్యూస్ వచ్చాయి. ఓ నివేదిక ప్రకారం ఈ ఛానెల్ ద్వారా ప్రధాని మోదీకి నెలకు రూ. 1.62 కోట్ల నుంచి రూ. 4.88 కోట్ల ఆదాయం వస్తోందట.

కుంభ మేళాలో ప్రధాన ఆకర్షణగా పావురం బాబా.. ప్రతి జీవిలో శివయ్య ఉంటాడని చెప్పాలనే లక్ష్యంతో..

ప్రయగరాజ్ లో త్రివేణీ సంగమం వద్ద మహా కుంభ అంగరంగ వైభవంగా మొదలైంది. తెల్లవారు జాము నుంచే భారీ సంఖ్యలో భక్తులు పవిత్ర గంగా నదిలో స్నానమాచరిస్తున్నారు. అయితే ఈ మహా కుంభకు వచ్చే యాత్రికులకు చోటా బాబా, చాబీ బాబా, పావురం బాబా వంటి సాధువులు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. మహాకుంభానికి వచ్చిన యాత్రికులు పావురం బాబాను చూడాలని.. అయన గురించి తెలుసుకోవాలని ఆసక్తిని చూపిస్తున్నారు. ప్రాపంచిక, అతీంద్రియ విషయాల గురించి తెలుసుకోవాలనుకుంటున్నారు. ఈ సందర్భంగా పావురం బాబా సొంత జీవిత లక్ష్యం కూడా తెరపైకి వచ్చింది. సృష్టిలో ప్రాణులకు చేసే సేవే గొప్ప సేవ అని బాబా చెప్పారు.

## కుంభ మేళాలో ప్రధాన ఆకర్షణగా పావురం బాబా.. ప్రతి జీవిలో శివయ్య ఉంటాడని చెప్పాలనే లక్ష్యంతో..



మహాకుంభలో పాల్గొనేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న సాధువులు ప్రయాగరాజ్ కు చేరుకున్నారు. వీరిలో జునా అఖారాకు చెందిన పావురం వాలే బాబా ఒకరు. రాజస్థాన్‌కు చెందిన బాబా పావురం వాలే బాబా అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. ఎందుకంటే అతను గత కొన్ని ఏళ్లుగా పావురాన్ని తలపై పెట్టుకుని తిరుగుతున్నాడు. మహాకుంభానికి వచ్చే యాత్రికులు బాబాను చూడగానే వెంటనే ఆయన గురించి తెలుసుకోవాలనే కుతూహలం చూపిస్తున్నారు. ఇహ పరలోక విషయాలకు సంబంధించిన అనేక విషయాలను తెలుసుకోవాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో ఈ బాబా తనకు జీవులకు సేవ చేయడమే లక్ష్యం అని .. ప్రతి జీవిలో దైవం ఉన్నాడని బాబా చెప్పారు.జీవులకు సేవ చేయడం సర్వోన్నతమైన మతం అని.. జీవులకు సేవ చేయాలి. ఇది ఒక్కటే తన లక్ష్యం అని పావురం వాలే బాబా చెప్పారు. సమస్త ప్రాణులకు సేవ చేయండి.. జీవులలో శివుడు ఉన్నాడని చెప్పారు. ఆవు, గోరు, నంది, మూడు సేవలు అత్యంత విశిష్టమైన సేవలు.. మిగిలినవన్నీ అబద్ధం. ఏది చేసినా.. ఏ తంత్ర సాధన చేసినా.. గోవులకు సేవ చేసినా అంతా సాధనే అవుతుందని అన్నారు,అంతేకాదు ఇంకా బాబా మాట్లాడుతూ తంత్ర మంత్రం సాధన చేస్తే ఎటువంటి ఫలితాలు వస్తాయో.. అదే విధంగా ఎవరు గోవుకు సేవ చేస్తారో వారికి కూడా అద్భుతమైన ఫలితాలు లభిస్తాయని చెప్పారు. జీవులకు సేవ చేయడమే పరమ ధర్మం.. ప్రతి జీవిలో శివుడిని చూస్తూ%ఔ% జీవులకు సేవ చేయమని తెలియజేసేందుకే ఇలా గత 9 ఏళ్ళుగా పావురాన్ని తలపై మోసుస్తున్నట్లు చెప్పారు.

పావురం బాబాది రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్. బాబా తరచుగా భక్తులకు.. జీవులకు సేవా గురించి బోధలను ప్రబోధించడం కనిపిస్తుంది. అతనిని.. అతనికి పెంపుడు పావురాన్ని చూసేందుకు జనం పోటీపడతారు.

## మహా కుంభలో సందడి చేస్తోన్న నాగ సాధువులు.. ఆడ నాగ సాధువు బట్టలు ధరించే విషయంలో నియమాలున్నాయని తెలుసా..

మహాకుంభ 2025 వేడుక సంగమ క్షేత్రం ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభమైంది. ఈ వేడుకలో లక్షలాది మంది భక్తులు, నాగ సాధువులు, అఖారాలు గంగలో స్నానం చేయడానికి ఇక్కడకు చేరుకున్నారు. వీరిలో నాగ సాధువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. వీరిలో మహిళా నాగ సాధువులు కూడా ఉన్నారు. ఈ రోజు మనం మహిళా నాగ సాధువుల జీవన విధానం గురించి ఆసక్తికరమైన విషయాలను గురించి తెలుసుకుందాం..ప్రయాగరాజ్‌లో మహాకుంభ మొదలైంది. ఈ రోజు జరుగుతున్న తొలి అమృత స్నానం చేయడానికి భారీగా భక్తులు తరలివచ్చారు. లక్షల మంది నాగ సాధువులు కూడా ఇక్కడికి చేరుకున్నారు. అయితే ఈ రోజు మనం మహిళా నాగ సాధువుల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను గురించి తెలుసుకుందాం.. చాలా మంది సాధువులు దుస్తులు ధరిస్తారు. అయితే కొంతమంది మాత్రం బట్టలు లేకుండా ఉంటారు. వీరిని దిగంబరులు అని పిలుస్తారు. అలాంటి వారిలో నాగ సాధువులు ఒకరు.. వీరు దిగంబరులుగా జీవిస్తారు. వీరిలో ఆడ నాగ సాధువులు కూడా ఉన్నారు. కానీ వీరి జీవన విధానం నాగ సాధువులకు కొంచెం భిన్నంగా ఉంటుంది. వీరి బట్టలు ధరిస్తారు.అయితే ఏక వస్త్రాన్ని మాత్రమే ధరించడానికి అనుమతించబడతారు. దాని రంగు గురుయా. అంతేకాదు మహిళా నాగ సాధువులు తమ నుదుటిపై తిలకం తప్పని సరిగా పెట్టుకోవాలి.స్త్రీ నాగ సాధువులు కుట్టని వస్త్రాన్ని ధరిస్తారు. దీనిని గంతి అంటారు. నాగ సాధువు కావడానికి ముందు మహిళ 6 నుంచి 12 సంవత్సరాల వరకు బ్రహ్మచర్యం పాటించాలి. మహిళలు ఇలా చేసిన తర్వాత మహిళా గురువు ఆ స్త్రీని నాగ సాధువులుగా మారడానికి అనుమతిస్తారు.నాగ సాధు దేవుడి ధ్యానంలో పూర్తిగా మునిగిపోయినట్లు.. దేవుడి ధ్యానంలో జీవిస్తానని నిరూపించుకోవాలి. అందుకనే ప్రాపంచిక అనుబంధాలతో అనుబంధం ముగిసినట్లు కొన్ని చర్యలు చేయాల్సి ఉంటుంది. మహిళా నాగ సాధు స్వయంగా తనకు తానే పిండ ప్రదానం చేసుకోవాలి.

# తొలిరోజే పోటెత్తిన మహాకుంభ మేళా














## ఏకంగా 90 లక్షల మంది రాజస్నానం

## లక్షలాదిగా తరలి వచ్చిన నాగ సాధువులు

## ఏక వస్త్రంతో మహిళా నాగ సాధువులు

## 10 ఏకరాలలో భక్తులకు సదుపాయాలు

%ప్రయోగ్ రాజ్ %-% ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభ మేళా వేడుక ఘనంగా ప్రారంభమైంది. త్రివేణీ సంగమ క్షేత్రంలో పవిత్ర స్నానమాచరించేందుకు లక్షలాది మంది భక్తులు తరలి వచ్చారు. తొలి రోజున తొలిరోజున పుష్య పౌర్ణమి సందర్భంగా తొలి రాజ స్నానం చేసేందుకు భక్తులు పోటెత్తారు.. ప్రతి స్నానఘట్టం భక్త జనంతో కిటకిటలాడాయి ..ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక అయిన ఈ మహా కుంభ 45 రోజుల పాటు సాగనుంది.. పిబ్రవరి 25 వ తేదీన మహా శివరాత్రి రోజున రాజ స్నానంతో ఈ వేడుక ముగుస్తుంది. ఈ వేడుకలో పాల్గొనేందుకు దేశం నలుమూల నుంచయి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా భక్తులు వస్తారని గంగా, యమునా, సరస్వతీ నదుల సంగమ ప్రదేశంలో పవిత్ర స్నానం ఆచరిస్తారని భావిస్తున్నారు. . తొలి రోజున ఏకంగా నాలుగు ప్రధాన స్నానఘట్టాలలో 90 లక్షల మంది రాజస్నానాలు ఆచరించినట్లు అధికారులు వెల్లడించారు.

ప్రయాగరాజ్‌లో మహాకుంభ మేళాలో తొలి అమృత స్నానం చేయడానికి భక్తులతో పాటు లక్షల మంది నాగ సాధువులు కూడా తరలివచ్చారు..ప్రయోగ రాజ్ స్నాన ఘట్టంలో వారు రాజస్నానం ఆచరించారు. గంగానది పరివాహక ప్రాంతంలో నాగ సాధువులు మకాం వేశారు.. మగ సాధువులతో పాటు మహిళా నాగ సాధువులు సైతం ఈ సారి భారీగా తరలి రావడం విశేషం .

%ఇక నాగ సాధువులలో ఎక్కువ మంది ఏక వస్త్రంతో ఉంటారు.. కొంతమంది మాత్రం బట్టలు లేకుండా ఉంటారు. వీరిని దిగంబరులు అని పిలుస్తారు. మహిళా నాగ సాధువులు కుట్టని వస్త్రాన్ని ధరిస్తారు. దీనిని గంటి అంటారు. నాగ సాధువు కావడానికి ముందు మహిళ 6 నుంచి 12 సంవత్సరాల వరకు బ్రహ్మచర్యం పాటించాలి. మహిళలు ఇలా చేసిన తర్వాత మహిళా గురువు ఆ స్త్రీని నాగ సాధువులుగా మారడానికి అనుమతిస్తారు. మహిళా నాగ సాధువులు తమ నుదుటిపై తిలకం తప్పని సరిగా పెట్టుకోవాలి.

ప్రయాగ్ రాజ్ సహా కుంభమేళా కోసం 10,000 ఎకరాల్లో ఏర్పాట్లు చేశారు. ఈ మహా కుంభలో రికార్డ్ స్థాయిలో సుమారు 40 కోట్ల మంది యాత్రికులు పాల్గొనే అవకాశం ఉందని అంచనా వేసింది. ఎటువంటి సమయంలోనైనా 50 లక్షల నుంచి కోటి మంది వరకు భక్తులు కుంభ మేళా పరిసర ప్రాంతాల్లో ఉండగలిగేలా అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచామని సీఎం యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. నదిలో భద్రతను పర్యవేక్షించడానికి ప్రత్యేక తేలియాడే పోలీసుస్టేషన్ మాత్రమే కాదు.. అకస్మాత్తుగా ఏదైనా అనుకోని సంఘటన జరిగితే భక్తుల రక్షణ కోసం నీటిలో తెలియాడే అంబులెన్స్ ను కూడా ఏర్పాటు చేశారు. నదిలో చిన్న చిన్న పడవలపై ప్రయాణిస్తూ భద్రతా సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ చేస్తున్నారు.భక్తుల భద్రత కోసం ఏకంగా 50 వేలమందిని మోహరించారు.. వారిలో ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు ఉన్నాయి. 55 ప్రత్యేక పోలీస్ స్టేషన్ లను ఏర్పాటు చేశారు..నిరంతరం సిసి కెమెరాలతో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. మహా కుంభమేళాకు వచ్చే భక్తులకు వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండేదుకు.. భద్రత కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసు అధికారులు చర్యలు తీసుకున్నారు. సంగం మేళా ప్రాంతానికి జవహర్‌లాల్ నెహ్రూ మార్గ్ (బ్లాక్ రోడ్) ద్వారా ప్రవేసించే విధంగా ఏర్పాటు చేశారు.. అదే విధంగా సంగ మేళా ప్రాంతం నుంచి బయటకు రావడానికి త్రివేణి మార్గాన్ని ఏర్పాటు చేశారు. అయితే కుంభ మేళా రాజ స్నానం సమయంలో సందర్శకులకు అక్షయవత్ దర్శనం మూసివేయనున్నారు.

# యవ్వనాన్ని ప్రసాదించే దివ్యమైన ఔషదం..

# అన్ని వ్యాధులకూ ఒకే ఆన్సర్ అశ్వగంధ..

నేటి బిజీ లైఫ్‌లో మన శరీరం అనేక రకాల మానసిక, శారీరక ఒత్తిళ్లను ఎదుర్కొంటుంది. అటువంటి పరిస్థితిలో, మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సవాళ్లతో పోరాడే శక్తిని మన శరీరానికి అందించే అశ్వగంధ ఒక సూపర్ ఫుడ్.
అశ్వగంధ శక్తి స్థాయిలను పెంచుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అలసట, ఒత్తిడి, వ్యాధులతో పోరాడవచ్చు. ఆరోగ్యకరమైన జీవితం కోసం మీ ఆహారంలో అశ్వగంధను చేర్చుకోండి.
అశ్వగంధ అనేది చాలా సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్న ఒక అద్భుతమైన మూలిక. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది.
అశ్వగంధ తీసుకోవడం వల్ల కలిగ్గి లాభాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.



అశ్వగంధను ఎలా ఉపయోగించాలి
అశ్వగంధ పొడి: మీరు ప్రతిరోజూ 1-2 గ్రాముల అశ్వగంధ పొడిని పాలలో కలిపి తీసుకోవచ్చు.
అశ్వగంధ కషాయం: అశ్వగంధ, దాల్చిన చెక్క, తులసిని నీటిలో మరిగించి కషాయాలను తయారు చేయండి.
అశ్వగంధ టీ: అశ్వగంధ పొడితో కూడిన టీ మార్కెట్‌లో సులభంగా దొరుకుతుంది.
అశ్వగంధ తైలం: అశ్వగంధ నూనెతో మర్దన చేయడం కూడా మేలు చేస్తుంది.
అశ్వగంధ పాలు: అశ్వగంధ పొడితో పాలను తినండి.
అశ్వగంధ మిఠాయి: మార్కెట్‌లో లభించే అశ్వగంధ మిఠాయిని తినండి.
అశ్వగంధ చాలా ప్రయోజనకరమైన మూలిక..
ఒత్తిడి ఉపశమనం: అశ్వగంధ ఒక సహజ అడాప్టోజెన్, ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.
బలం, శక్తి: ఇది శారీరక, మానసిక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది, తద్వారా అలసట, బలహీనతను నివారిస్తుంది.
ఇమ్యూనిటీ బూస్టర్: అశ్వగంధ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, తద్వారా అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షిస్తుంది.
హార్మోన్ బ్యాలెన్స్: అశ్వగంధ ముఖ్యంగా మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను సమతుల్యం చేస్తుంది. పురుషులలో టెస్టోస్టెరాన్‌ను పెంచుతుంది.
కీళ్ల నొప్పులు: ఇది కీళ్లలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.
గుండె ఆరోగ్యం: అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.



నిద్రలేమి సమస్యకు..
మీరు నిద్రలేమితో ఇబ్బంది పడుతుంటే, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. ఇది ఒత్తిడిని తగ్గించి మంచి నిద్రను పొందేందుకు సహాయపడుతుంది. అశ్వగంధ పొడిని పాలలో కలిపి రాత్రి పడుకునే ముందు తాగండి.. ఇది మేలు చేస్తుంది.
కీళ్ల నొప్పుల సమస్యకు..
మీరు కీళ్ల నొప్పులు లేదా వాపులతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి.
రోగనిరోధక శక్తి పెంచేందుకు..
మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నప్పటికీ, మీరు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. దీనితో మీరు అనేక వ్యాధులను నివారించవచ్చు.


## జీడిపప్పు పాలు ఎప్పుడైనా తాగారా?
## దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..



**జీడీపప్పు పాలు తయారీ విధానం:** ముందుగా జీడిపప్పును పాన్‌లో వేసి దోరగా వేయించుకోవాలి. అవి చల్లారక మిక్సీ గిన్నెలో వేసుకుని తగనని నీళ్లు చేసుకుని మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత దాన్ని మెత్తటి క్లాత్‌లో కి మార్చుకుని తగనన్ని నీళ్లు పోసుకుంటూ వడకట్టుకుంటే జీడిపప్పు పాలు రెడీ అయిపోతుంది. ఈ పాలన డైరీ పాలలానే టీ, కాఫీ, ఫుడ్ ప్రొడక్ట్స్ లో కూడా వాడుకోవచ్చని ఆహార నిపుణులుచెబుతున్నారు.అలాగేజీడిపప్పుపాలవల్లకలిగేఆహార ప్రయోజనాలను తెలుసుకుందాం.
**గుండె ఆరోగ్యం మెరుగు:** జీడిపప్పు పాలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అందువల్ల ఇది అద్భుతమైన గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. జీడిపప్పు పాలలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉంటుందని.. ఈ రెండూ గుండె జబ్బులను నివారించడంలో సాయం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
**బరువు తగ్గుదల:** జీడిపప్పు ఎక్కువగా తీసుకుంటే బరువు పెరుగుతారు. పరిమితంగా తింటే బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు.. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడే ప్రయోజనకరమైన కొవ్వులను ఇది అందిస్తుంది. అలాగే జీడిపప్పు పాలలో ఎల్-అర్జినైన్‌తో సహా మొక్కల ఆధారిత ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వాస్కులర్ సర్క్యులేషన్, రియాక్టివిటీని మెరుగుపరుస్తుంది.
**కళ్లకు మంచిది:** జీడిపప్పు పాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ల ఆరోగ్యానికి మంచిది. ఇది కళ్ళలో ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్యులార్ దెబ్బతినకుండా నిరోధిస్తుంది. జీడిపప్పులో ఉండే జియాక్సంతిన్, లుటీన్ అనే యాంటీఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
**మెరుగైన రోగనిరోధక శక్తి:** జీడిపప్పు పాలలో జింక్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా.. జీడిపప్పు పాలు శరీరంలోని వాపు ప్రక్రియలను తగ్గిస్తుంది.
**ఎముకలకు బలం:** జీడిపప్పు పాలను రెగ్యులర్‌గా మీ డైట్‌లో చేర్చుకుంటే.. విటమిన్ కే లోపాన్ని నివారించవచ్చు. అలాగే, కాల్షియం వంటి ఇతర అవసరమైన పోషకాలతో జత చేసినప్పుడు, విటమిన్ కే ఎముక సాంద్రత నిర్వహణను ప్రోత్సహిస్తుంది. ఇది ధృడమైన ఎముకలకు దోహదపడుతుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేందంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..
ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..
**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హోల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.
**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.
ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.
**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.
**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.



# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..

ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.



**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:** నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే..
# మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.
**మెదడు ఆరోగ్యం:** టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.
**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:** అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా:డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.
**మూడ్ ని మార్చుతుంది:** ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చిక్కాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.
**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

## : రిటైర్మెంట్ అయినా నో టెన్షన్.. ఈ మూడు పథకాలతో ఎన్నో ప్రయోజనాలు




: రిటైర్మెంట్ అయినా నో టెన్షన్.. ఈ మూడు పథకాలతో ఎన్నో ప్రయోజనాలు

రిటైర్మెంట్ ప్లానింగ్ అనేది ప్రతి ఒక్కరికీ అత్యంత కీలకం. దాన్ని సక్రమంగా అమలు చేసినప్పుడే జీవితంలో ఆర్థిక ఒడిదొడుకులు ఉండవు. ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంతంగా జీవించే అవకాశం కలుగుతుంది. ఈ విషయం చ్చాలా మంది తెలిసిందే అయినప్పటికీ, దాని ప్రణాళికాబద్ధంగా అమలు చేయలేకపోతున్నారు. దీనికి ప్రధాన కారణం వారికి రిటైర్మెంట్ పథకాల గురించి తెలియకపోవడమే. ఈ నేపథ్యంలో మన దేశంలో అమల్లో ఉన్న మూడు ప్రధాన రిటైర్మెంట్ పథకాల గురించి తెలుసుకుందాం. వాటిలో డబ్బులను పెట్టడానికి ఉన్న అవకాశాలు, రాబడి, వడ్డీ, రిస్కు వివరాలు ఇవే.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ప్రభుత్వ మద్దతు కలిగిన దీర్ఘకాలిక పొదుపు పథకం. ఎటువంటి రిస్కు లేకుండా ఆదాయం కోరుకునే వారికి చాలా ఉపయోగంగా ఉంటుంది. ఈ పథకం కాల వ్యవధి 15 సంవత్సరాలు. దీనిపై ఏడాదికి 7.1 శాతం వడ్డీ రేటు అందిస్తారు. ఈ రేటును ప్రతి త్రైమాసికంలో ప్రభుత్వం నిర్ణయిస్తుంది. దీనిలోని డిపాజిట్లకు ఆదాయపు పన్ను చట్టం కింద మినహాయింపులు లభిస్తాయి. సెక్షన్ 80 సీ కింద రూ.1.50 లక్షల వరకూ అందజేస్తారు. ఈ పథకంపై డిపాజిట్ పై వడ్డీకి పన్ను ఉండదు. పీపీఎఫ్ కు ప్రభుత్వం మద్దతు ఉంటుంది. వచ్చే రాబడికి దాదాపు హామీ లభిస్తుంది. పన్ను రహిత వడ్డీ, మెచ్యూరిటీ ఆదాయం అదనపు ప్రయోజనాలు. అయితే 15 ఏళ్ల లాక్ ఇన్ పిరియడ్ లిక్విడిటీని పరిమితం చేస్తుంది. దీనిలో వచ్చే రాబడులు.. ద్రవ్యోల్బణాన్ని అధిగమించకపోవచ్చు.ఈపీఎఫ్ అనేది చాలా మందికి తెలిసిన పథకం. 20 లేదా అంతకన్నా ఎక్కువ మంది ఉద్యోగులు, కార్మికులు ఉన్న ప్రతి సంస్థలోనూ దీన్ని అమలు చేస్తారు. ప్రతి నెలా ఉద్యోగి, కార్మికుడికి వచ్చే జీతంలో కొంత మొత్తాన్ని దీనిలో జమ చేస్తారు. దానికి సమాన మొత్తాన్ని కంపెనీ యాజమాన్యం అందజేస్తుంది. ఉద్యోగి జీతంలో సుమారు 12 శాతం కట్ చేసి ఈపీఎఫ్ లో జమ చేస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో దీనిపై 8.15 శాతం వడ్డీ రేటు అందజేస్తున్నారు. ప్రభుత్వం పర్యవేక్షణ ఉండడంతో రిస్కు ఉండదు. ఈపీఎఫ్ డిపాజిట్లపై రూ.1.50 లక్షల వరకూ ఉద్యోగులకు ఆదాయపు పన్ను మినహాయింపు లభిస్తుంది. పదవీ విరమణ వరకూ ఉంచితే మెచ్యూరిటీ రాబడులపై పన్ను ఉండదు. ఉద్యోగితో పాటు యజమాని కూడా డబ్బులను జమ చేయడంతో పొదుపు పెరుగుతుంది. విద్య, ఇంటి కొనుగోలు, వైద్యం, అత్యవసర పరిస్థితుల్లో పాక్షిక ఉపసంహరణలు చేసుకోవచ్చు. పీపీఎఫ్ తో పోల్చితే వడ్డీరేటు ఎక్కువగా ఉంటుంది. అయితే జీతం పొందే వ్యక్తులకు మాత్రమే దీన్ని పరిమితం చేశారు.పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) నియంత్రణలో ఎన్పీఎస్ అమలవుతుంది. ఇది మార్కెట్ లింక్డ్ రిటైర్మెంట్ సేవింగ్స్ ప్లాన్. దీనిలో ఈక్విటీ, కార్పొరేట్ బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు కలిపి ఉంటాయి. దేశంలోని పౌరులందరూ దీనిలో డబ్బులను ఇన్వెస్ట్ చేయవచ్చు. పదవీ విరమణ అంటే దాదాపు 60 ఏళ్ల వచ్చే వరకూ ఉంటుంది. వడ్డీ, రాబడులు 8 నుంచి 10 శాతం వరకూ ఉంటాయి. షరతులతో కూడిన పరిమిత ఉపసంహరణలకు అవకాశం ఉంటుంది. ఎన్పీఎస్ నుంచి వచ్చే రాబడులు మార్కెట్ రిస్కులకు లోబడి ఉంటాయి. మెచ్యూరిటీ కార్పస్ లో 60 శాతం పన్ను రహితం, మిగిలిన 40 శాతాన్ని యాన్యుటీ కొనుగోలు చేయడానికి తప్పనిసరిగా ఉపయోగించాలి. దీనిపై పన్ను విధిస్తారు.

# వ్యాపారం

## త్వరలోనే టాటా ఈవీ బైక్ లాంచ్.. అసలు నిజం ఏంటంటే?




భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాడకం వేగంగా పెరుగుతోంది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో ప్రముఖ కంపెనీలు దూసుకుపోతున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల విభాగంలో గుర్తింపు పొందిన తర్వాత టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ బైక్‌ల తయారీకి సిద్ధమవుతున్నట్లు పలువురు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో టాటా ఈవీ బైక్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

ప్రపంచవ్యాప్తంగా ఈవీ వాహనాలపై పెరుగుతున్న డిమాండ్ దృష్టిలో పెట్టుకుని దేశీయ కంపెనీ అయిన టాటా మోటర్స్ ఈవీ బైక్స్ లాంచ్ చేయడానికి చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా టాటా ఈవీ బైక్ పట్టణ ప్రాంతాల్లోని ట్రాఫిక్ సమస్యను తీర్చడంతో పాటు పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ బైక్‌ల తయారీ ప్రణాళికలను అధికారికంగా ప్రకటించనప్పటికీ, మార్కెట్ ఊహాగానాలతో పాటు సోషల్ మీడియా చర్చలు బట్టి చూస్తే త్వరలోనే టాటా మోటర్స్ ఈవీ బైక్‌ను లాంచ్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. టాటాకు సంబంధించిన మొదటి ఎలక్ట్రిక్ బైక్ ఫీచర్ల గురించి పుకార్లు విస్తృతంగా షికార్లు చేస్తున్నాయి. పుకార్ల ప్రకారం టాటా ఈవీ బైక్ గరిష్టంగా గంటకు 80-100 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయేలా రూపొందిస్తున్నారు. అలాగే ఈ ఈవీ బైక్‌ను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 150 నుంచి 200 కిలో మీటర్ల మైలేజ్ ఇచ్చేలా లాంచ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. టాటా బైక్ టాటా మోటార్స్ స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ, వివిధ పరిస్థితుల కోసం రూపొందించిన మల్టీ-రైడింగ్ మోడ్‌లతో సహా అధునాతన సాంకేతికతతో తన ఎలక్ట్రిక్ బైక్‌ను సన్నద్ధం చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఈ బైక్ బ్యాటరీ సాంకేతికతను ఉపయోగించి టాటా అద్భుతమైన యూజర్ ఫ్రెండ్లీ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

అయితే ఈవీ బైక్ లాంచ్‌తో పాటు అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్మించడంపై టాటా దృష్టి సారించినట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. టాటా పవర్ ఆర్మ్ ద్వారా, కంపెనీ ఇప్పటికే భారతదేశం అంతటా ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌లను విస్తరించే పనిలో ఉంది. ఈ ప్రయత్నం టాటాకు సంబంధించిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల పరిచయాన్ని మరింత వేగవంతం చేస్తుందని భావిస్తున్నారు.

## ఛాంపియన్స్ ట్రోఫీలో చెత్త రికార్డ్.. గెలిచిన మ్యాచ్‌లకంటే ఎక్కువ మ్యాచ్‌లు ఓడిన ఏకైక జట్టు ఏదో తెలుసా?




ఛాంపియన్స్ ట్రోఫీలో ఇప్పటివరకు అత్యధిక మ్యాచ్‌లు ఆడిన జట్టు ఏది? ఎక్కువ మ్యాచ్‌లు గెలిచిన జట్టు, ఎక్కువ మ్యాచ్‌లు ఓడిన జట్టు ఏది? అలాగే, ఛాంపియన్స్ ట్రోఫీలో కొత్తగా ఎంట్రీ ఇచ్చిన జట్టు ఏది? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. ఈ ఐసీసీ టోర్నీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. మినీ వరల్డ్ కప్‌గా పిలిచే ఈ టోర్నీలో ఈసారి ప్రపంచం నుంచి 8 జట్లు పాల్గొంటున్నాయి. ఆతిథ్య పాకిస్థాన్‌తో పాటు భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, అఫ్ఘానిస్థాన్‌ల పేర్లు ఇందులో ఉన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, ఈ 8 జట్లలో, ఏ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యుత్తమ ప్రదర్శన చేసింది? ఈ ఐసీసీ టోర్నమెంట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన జట్టు ఏది? మరి, గెలిచిన దానికంటే ఎక్కువ మ్యాచ్‌లు ఓడిన ఏకైక జట్టు ఏది? ఇలా అన్ని వివరాలు పూర్తిగా తెలుసుకుందాం..అత్యధిక మ్యాచ్‌లు ఆడిన భారత్..

ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన జట్టు భారత్. ఇప్పటివరకు 29 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 18 గెలిచి, 8 మ్యాచ్‌ల్లో భారత జట్టు ఓడిపోయింది. మరో 3 మ్యాచ్‌లంలో ఫలితం తేలలేదు. అంటే, కొన్ని కారణాల వల్ల పాయింట్లను పంచుకోవలసి వచ్చింది. దీంతో మ్యాచ్‌ల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, ఇతర 7 జట్ల కంటే భారత్ విక్టరీ జాబితా ఎక్కువగా కనిపిస్తుంది.ఆస్ట్రేలియా గురించి చెప్పాలంటే, ఛాంపియన్స్ ట్రోఫీలో 24 మ్యాచ్‌లు ఆడింది. అందులో 12 గెలిచి, 8 మ్యాచ్‌ల్లో ఓటమిని ఎదుర్కొంది. ఈ ఎల్లో జెర్సీ జట్టుకు 4 మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు. ఆస్ట్రేలియాలాగే దక్షిణాఫ్రికా కూడా ఛాంపియన్స్ ట్రోఫీలో 24 మ్యాచ్‌లు ఆడి 12 విజయాలు సాధించింది. కానీ, ఓటమి ఆస్ట్రేలియా కంటే ఎక్కువగా ఉంది. దక్షిణాఫ్రికా 11 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. కేవలం ఒక మ్యాచ్ టై అయింది.తుఫాన్ సెంచరీతో దడ పుట్టించిన 41 ఏళ్ల భారత బ్యాటర్..

ఆతిథ్య పాకిస్థాన్ గురించి చెప్పాలంటే, అది ఛాంపియన్స్ ట్రోఫీలో 23 మ్యాచ్‌లు ఆడింది. అందులో 11 గెలిచింది. 12 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఈ విధంగా, ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడుతున్న 8 జట్లలో గెలిచిన దానికంటే ఎక్కువ మ్యాచ్‌లను కోల్పోయిన ఏకైక జట్టుగా నిలిచింది.

ఇంగ్లండ్, వెస్టిండీస్, న్యూజిలాండ్ రికార్డులు..

ఇంగ్లండ్ జట్టు గురించి చెప్పాలంటే, ఛాంపియన్స్ ట్రోఫీలో ఇప్పటివరకు 25 మ్యాచ్‌లు ఆడింది. అందులో 14 గెలిచి, 11 ఓడింది. వెస్టిండీస్ 24 మ్యాచ్‌లు ఆడగా, అందులో 13 గెలిచి 10 ఓడింది. ఒక మ్యాచ్ టై అయింది. వెస్టిండీస్ లాగా, న్యూజిలాండ్ కూడా 24 మ్యాచ్‌లు ఆడింది. అయితే 12 గెలిచింది. 10 ఓడిపోయింది.

# క్రీడలు

## ఛాంపియన్స్ ట్రోఫీకి ఆస్ట్రేలియా జట్టు ఇదే.. టీమిండియాకు రిస్కీ ప్లేయర్స్ వచ్చేశారుగా..




ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీకి ఆస్ట్రేలియా జట్టును ప్రకటించారు. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ తలపడనున్నాయి. ఫిబ్రవరి 22న బరిలోకి దిగడం ద్వారా ఆస్ట్రేలియా జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ ప్రచారాన్ని ప్రారంభించనుంది.ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఆస్ట్రేలియా జట్టును ప్రకటించారు. 15 మంది సభ్యులతో కూడిన ఈ జట్టుకు పాట్ కమిన్స్ నాయకత్వం వహించనున్నాడు. జట్టులో చాలా మంది అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు. యువ ఆటగాడు ఆరోన్ హార్డీ కూడా జట్టులో చోటు సంపాదించాడు. స్టార్టర్స్‌గా ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్, ఆరోన్ హార్డీ ఎంపికయ్యారు.మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌గా స్టీవ్ స్మిత్, మార్నస్ లాబుషాగ్నే కనిపించారు. అలాగే, ఆల్ రౌండర్లుగా మార్కస్ స్టోయినిస్, మిచెల్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్‌లు జట్టులోకి వచ్చారు. అతనితో పాటు అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్‌లు వికెట్ కీపర్‌లుగా ఉన్నారు.జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్, నాథన్ ఎల్లిస్ ఫాస్ట్ బౌలర్‌లుగా జట్టులో ఉండగా, ఆడమ్ జంపా మాత్రమే స్పిన్నర్. దీని ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా జట్టు ఎలా ఉందో ఓసారి చూద్దాం..%టీమిండియా వద్దంది.. కట్‌చేస్తే.. ఏడాదిలో 4 ట్రోఫీలు ఎత్తేశాడుఆస్ట్రేలియా వన్డే జట్టు: పాట్ కమ్మిన్స్ (సి), అలెక్స్ కారీ, నాథన్ ఎల్లిస్, ఆరోన్ హార్డీ, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషాగ్నే, మిచెల్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, మాట్ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోనిస్ జంపా.2025 ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమవుతుంది. అలాగే, మార్చి 9న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. హైబ్రిడ్ ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీలో అత్యధిక మ్యాచ్‌లు పాకిస్థాన్‌లో జరగనుండగా, భారత జట్టు మ్యాచ్‌లకు దుబాయ్ ఆతిథ్యం ఇవ్వనుంది.ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ప్రచారాన్ని టీమిండియా ప్రారంభించనుంది.ఫిబ్రవరి 22న లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో ఆస్ట్రేలియా తన తొలి మ్యాచ్‌ని ఇంగ్లండ్‌తో ఆడనుంది. ఆస్ట్రేలియా జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ఎలా ఉందో ఓసారి చూద్దాం..

# శ్రీ వేంకటేశ్వర దివ్యచరిత్ర-2

## భృగువు చరిత్ర:



భృగువు బ్రహ్మమానసపుత్రులలో ఒకఉడు.
ఇతని పుత్రుఉడు కవి. పౌత్రుడు అసురులకు గురువు అయిన శుక్రాచార్యులు.
భార్గవ వంశ మూలపురుషుడు అయిన భృగువు బ్రహ్మ హృథయ స్థానం నుండి జన్మించెను
ఇదికాక ఇతనికి ఖ్యాతివలన ధాత, విధాత అని ఇరువురు కొడుకులు కలిగిరి. అందు ధాతకు మృకండుఉడు, విధాతకు ప్రాణుఉడును జన్మించిరి.
ప్రాణుని కొడుకు వేదశిరుఉడు. వేదశిరుని కొడుకు ఉశేనస్సు. మృకండుని కొడుకు మార్కండేయుఉడు.
భృగు మహర్షి ప్రజాపతులలో నవ బ్రహ్మలలో అగ్రజుడు కనుక ఆయన అత్యంత శక్తివంతుడే కాకుండ సకల దేవతలకు సకల ఋషులకు మానవులకు పూజ్యుడు
వారుణ యాగమున అగ్ని తేజమున జన్మించెను కనుక "వారుణీ విద్య" కు అధిపతి అయ్యారుఇతఉడు భాగీరథీ దక్షిణతీరమున మహాపద్మము అనియెడు పురమునందు ఉండెనుఅతని భార్య పులోమ గర్భవతిగా ఉన్నప్పుడు, ఒకనాడు భృగువు "నేను నదీ స్నానానికి వెళ్ళొస్తాను, ఈలోగ నువ్వు నిత్యాగ్నిహెూత్రానికి అవసరమిన సామాగ్రి కూర్చుము" అని చెప్పి వెడలినాడు.
పులోమ హెూమగుండంలో అగ్ని వెలిగించి, మిగతా పనులు చేసుకుంటూ వుండగా
పులోముడు అను రాక్షసుడు, అక్కడికి వచ్చి ఆమెను చూసి కామించి, ఆమె గురించి అగ్నిదేవున్ని అడుగుతాడు.
" నేను నిజం చెప్పిన పులోమకి హాని కలుగును, అబద్ధము చెప్పిన నాకు అసత్య దోషము అంటును అని" అని అగ్నిదేవుడు యోచించి
చివరికి నిజమ చెప్పాలనే నిర్ణయంతో, ఆమె భృగు మహర్షి భార్య పులోమ అని చెప్తాడు.
పులోముడు ఆమెను పెళ్ళి కాకముందు ప్రేమిస్తాడు
కాని పులోమ తిరస్కరిస్తుంది.
ఇప్పుడు సమయం వచ్చిందని ఆమెను చెరబట్టాలని నిశ్చయించి
పేద్ద వరాహంగా మారి ఆమెను తన భుజాలపై వేసుకుని పారిపోవడానికి ప్రయత్నించగా ఆమెకు ప్రసవం జరిగి మగ పిల్లవాడు జన్మిస్తాడు
అతనే చ్యవనడు, అత్యంత శక్తి మంతుడు
ఆ బాలుడు కోపంతో పులోమున్ని చూడగానె, మంటలలో పులోముడు కాలిపోతాడు.
అప్పుడు పులోమ ఆ పిల్లవాని తీసుకొని ఆశ్రమానికి పోయి జరిగిందంతా భృగువు కి చెప్తుంది.
భృగువు కోపంతో నీ గురించి ఎవరు చెప్పారు అని అడుగుగా అగ్నిదేవుడు చెప్పాడు అని పులోమ చెప్తుంది.
అగ్నిదేవుడు నేను అబద్ధం చెప్పిన పాపం చుట్టుకుంటుందని నిజం చెప్పాను అని పలుకగా భృగువు " ఇక నుండి నువ్వు సర్వభక్షకునివి అగుదువు" అని శపిస్తాడు.
అప్పుడు అగ్నిదేవుడు "నేను సర్వభక్షకున్ని అయిన, దేవతలకు హవిస్సులు ఎలా తెసుకెళ్ళలి" అని, తన మంటలను ఆపివేస్తాడు.
ఇక హెూమాలు, దేవతలకు హవిస్సులు లేకపోవడంతో బ్రహ్మదేవుడు అగ్ని దగ్గరికి వచ్చి "ఓ అగ్నిదేవా, భృగువు శాపం ప్రకారం నువ్వు సర్వభక్షకునివే,
కానీ నీ పవిత్రత పోలేదు కావున నువ్వు ఎప్పటిలాగే దేవతలకు హవిస్సులు చేరవేస్తూండు"
అని చెప్పగా అగ్నిదేవుడు అంగీకరిస్తాడు
ఇంతటి శక్తి మంతుడు ఆ భృగు మహర్షి అంతే కాక
భగవద్గీతలో శ్రీ కృష్ణ పరబ్రహ్మ భృగువు గురించి ఇలా పలికెను
శ్లో: మహర్షీణాం భృగురహం గిరామస్మ్యక మక్షరం!
యజ్ఞానాం జపయజ్ఞోస్మి స్థావరాణాం హిమాలయం!!
మహర్షులలో భృగుమహర్షిని నేనే
అక్షరములలో ఓంకారమును నేనే
యజ్ఞములలో జపయజ్ఞము నేనే
స్థావరములలో హిమాలయమును నేనే యని పరమాత్మ పలికెను
అనగా శ్రీ మహా విష్ణువే "భృగు మహర్షి" యని అవగతమవుతున్నది
తన తపఃశక్తిచే తన పాదమునఒక నేత్రం మొలిచేలా చేసుకున్నమహా విశిష్టత కలిగిన మహాత్ముడు భృగు మహర్షి
ఆందువల్ల త్రిమూర్తులను పరీక్ష జేయగల కార్యమాయన మాత్రమే నిర్వర్తింపగలడు అని నిశ్చయించినారు
తక్కిన మునులు కూడా "భృగువును పంపినచో పని చక్కబడును" అని ఏకీభవించిన వారయి వారి ఆమోదమును తెలిపిరి.
భృగువు తన పై బెట్టిన దుష్కర కార్యసాధనకై వారి వద్ద శెలవు గైకొని వెడలినాడు..
నిత్యనిర్మల గోవిందా, నీలమేఘశ్యామా గోవిందా, పురాణపురుష గోవిందా, పుండరికాక్ష గోవిందాబీ
గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా, గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా.
శ్రీవేంకటేశ్వరునిదివ్య లీలల లో మరికొన్ని తదుపరి సంపుటిలో తెలుసుకుందాం.

# విజయవాడ కనకదుర్గమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెజవాడ కనకదుర్గమ్మ కొలువైన (ఇంద్రకీలాద్రి) శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకి.. అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. ఇక్కడ శ్రీచక్ర అధిష్టాన దేవత దుర్గమ్మగా వెలసింది! కోరినవారికి వరాలిచ్చే కొంగు బంగారంగా 'బెజవాడ కనకదుర్గ'గా వాసికెక్కింది. ఈ దుర్గ గుడి క్షేత్ర పాలకుడు.. ఆంజనేయస్వామి. అందుకే ఇక్కడికొచ్చే భక్తులు ముందుగా హనుమను దర్శించుకొని.. ఆపై అమ్మవారిని.. మల్లేశ్వరస్వామివారిని దర్శించుకుని.. ఆశీస్సులు పొందుతుంటారు.

**ఇంద్రకీలాద్రి స్థలపురాణం**

త్రైలోక్యమాత.. దుర్గాదేవి లోకకంటకుడైన మహిషాసురుడిని సంహరించిన అనంతరం.. ఇంద్రాది దేవతల కోరికపై పరమ పవిత్రమైన ఇంద్రకీలాద్రి మీద మహామహిమాన్వితమైన మహిషాసుర మర్దిని రూపంలోనే స్వయంభువుగా వెలిసింది. ఇక్కడే 12వ శతాబ్దంలో విష్ణువర్ధన మహారాజు అమ్మవారిని కొలిచినట్లు శాసనాలు చెబుతున్నాయి. విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణ దేవరాయలు అమ్మవారిని దర్శించుకున్నట్లు చరిత్రలో ఉంది. ఉగ్ర స్వరూపిణిగా ఉన్న అమ్మవారిని శంకరాచార్యులు దర్శించుకుని శ్రీచక్రం వేసి శాంతి స్వరూపిణిగా మార్చారని స్థలపురాణంలో ఉంది.పరిసరాల్లోని ఉపాలయాలు: ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ఆలయంతో పాటు మల్లేశ్వరాలయం, క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వరాలయం, నటరాజస్వామి ఆలయం ఉన్నాయి. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాలను సందర్శించి భక్తితో పూజలు చేస్తారు.

**దర్శన సమయాలు**

వేకువజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారిని దర్శనం చేసుకోవచ్చు. మధ్యాహ్నం భోగం సమయంలో కాసేపు దర్శనాన్ని నిలిపివేస్తారు.

ఆలయంలో చేసే ప్రధాన పూజలు: ఇంద్రకీలాద్రిపై ఖడ్గమాల, లక్ష కుంకుమార్చన, స్వర్ణపుష్పాలతో అర్చన, శ్రీ చక్రార్చన, చండీహెూమం, శాంతి కల్యాణం ప్రధానపూజలు.

ఖడ్గమాల పూజ తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సేవలో పాల్గొనే భక్తులు రూ. 516 చెల్లించి వేకువజామున 4 గంటలకు ఆలయానికి చేరుకోవాలి. రెండుగంటల పాటు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ పూజ జరుగుతుంది. ఒక టిక్కెట్టుపై దంపతులను అనుమతిస్తారు.

మిగతా పూజలకూ రుసుం.. రూ. 516 మాత్రమే. ఈ పూజలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి. ఒక టిక్కెట్టుపై దంపతులు పాల్గొనవచ్చు. ఈ పూజల కోసం ఉదయం 8 గంటలకే ఆలయానికి చేరుకోవాలి. ప్రధానమైన పూజల్లో స్వర్ణపుష్ప పూజ ఒకటి. ప్రతి గురువారం సాయంత్రం 5.15 గంటల నుంచి 6.30 గంటల వరకు అమ్మవారి అంతరాలయంలో 108 స్వర్ణపుష్పాలతో జరిగే ఈ పూజలో భక్తులు రూ. 2,500 చెల్లించి పాల్గొనవచ్చు. కేవలం ఏడు టిక్కెట్లు మాత్రమే ఇస్తారు.

రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు హారతుల సమయం. ఈ సమయంలో అమ్మవారి హారతులు తిలకించేందుకు రూ. 200 టిక్కెట్టు తీసుకుంటే.. ఒక టిక్కెట్టుపై ఇద్దరు చొప్పున అనుమతిస్తారు. స్థలాభావం కారణంగా కేవలం 20 టిక్కెట్లు మాత్రమే రోజూ సాయంత్రం 4 గంటల నుంచి దేవస్థానం అధికారులు కౌంటరులో విక్రయిస్తారు. దసరా ఉత్సవాలు, భవానీదీక్షలు, బ్రహ్మోత్సవాల సమయంలో కాకుండా ఈ పూజలు నిర్వహించుకోవచ్చు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రం, రవిక, లడ్డూప్రసాదం అందజేస్తారు. దేవస్థానంలో నిర్వహించే పూజలు: ఇంద్రకీలాద్రిపై దేవస్థానంలో పరిమిత దినాల్లో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్బారు సేవ, ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సేవలు జరుగుతాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కృష్ణానదీ తీరాన దుర్గాఘాట్‌లో కృష్ణమ్మకు పంచహారతులు ఇస్తారు. ఈ హారతులను భక్తులంతా తిలకించవచ్చు. దసరా రోజుల్లో భవానీలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తారు.

అన్నప్రసాద వితరణ: 1991 నుంచి ఇంద్రకీలాద్రిని దర్శించుకునే భక్తులకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తోన్నారు. భక్తులు అందించిన విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వాటిపై వచ్చే ఆదాయంతో రోజూ 5 వేల మందికి ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అన్నప్రసాద వితరణ చేస్తున్నారు.

రవాణా సౌకర్యాలు: విజయవాడ.. రైలు.. రోడ్డు.. విమాన మార్గాల్లో అనుసంధానమై వుంది. కోల్‌కతా- చెన్నై జాతీయరహదారిపై ఉన్న నేపథ్యంలో విజయవాడకు దేశం నలుమూలల నుంచి రోడ్డుమార్గంలో చేరడం చాలా సులభం. ఆపై ఇక్కడి పండిట్ నెహ్రూ సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ఇంద్రకీలాద్రిపైకి ప్రతి 10 నిమిషాలకో సిటీ/ మెట్రో బస్సు చొప్పున ఉన్నాయి. అలాగే ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి. సొంత వాహనాల ద్వారా అమ్మవారి సన్నిధికి చేరుకోవచ్చు. అలాగే విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ మెట్రో బస్సులతో పాటు ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు విస్తృతంగా లభిస్తాయి. గన్నవరం విమానాశ్రయం ద్వారా కూడా సుదూర ప్రాంతాల వారు సులభంగా విజయవాడ-ఇంద్రకీలాద్రిని చేరవచ్చు.వసతి సౌకర్యం: ఇంద్రకీలాద్రిపై మేడపాటి గెస్ట్‌హౌస్.. ఇంద్రకీలాద్రి గెస్ట్‌హౌస్‌ల్లో కలిపి మొత్తం (ఏసీ.. నాన్ ఏసీ) 55 గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజుకు కనిష్ఠంగా రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1200 చొప్పున రుసుంతో కేటాయిస్తారు. ఇవి కాకుండా విజయవాడ నగరంలో పలు ప్రభుత్వ.. ప్రైవేటు వసతిగృహాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వసతి గురించి భక్తులు ఇబ్బంది పడాల్సిన పనిలేదు. మరిన్ని వివరాలకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

# రాశిఫలాలు




**మేషం...**
నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కుటుంబ సౌఖ్యం లభిస్తుంది. ప్రయత్నకార్యాలన్నీ వెంటనే ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం ఏర్పడుతుంది. సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. రుణబాధలు తొలగిపోతాయి. ధైర్యసాహసాలతో ముందుకువెళ్తారు.

**వృషభం...**
వృత్తిలో ఇబ్బందులను అధిగమిస్తారు. ఇతరులకు ఇబ్బందిని కలుగజేసే పనులను మానుకోవాల్సి వస్తుంది. మీరు చేసే ప్రతిపనిలో వ్యతిరేక ఫలితాలు కలుగకుండా జాగ్రత్త అవసరం. నూతనకార్యాలు ప్రారంభించకుండా ఉంటే మంచిది. ధైర్యసాహసాలతో నూతనకార్యాలు ప్రారంభిస్తారు.

**మిథునం...**
గృహంలో జరిగే మార్పులవల్ల ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. చేసే పనులలో ఇబ్బందులు ఉంటాయి. కొత్త పనులను ప్రారంభించడం మంచిదికాదు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

**కర్కాటకం..**
కీర్తి, ప్రతిష్ఠలు అధికమవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. శుభకార్యప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. శుభవార్తలు వింటారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందంగా ఉంటారు. ప్రతయ్న కార్యాలన్నింటిలో సఫలీకృతులవుతారు.

**సింహం..**
పక్కదోవ పట్టించేవారి మాటలు వినకూడదు. క్రీడాకారులకు, రాజకీయరంగాల్లోని వారికి మానసిక ఆందోళన తప్పదు. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. స్థిరాస్తుల విషయంలో మిక్కిలి జాగ్రత్త అవసరం. నూతన కార్యాలు వాయిదావేసుకోవడం మంచిది.

**కన్య...**
కోపాన్ని తగ్గించుకుంటే మంచిది. కఠిన సంభాషణవల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. మనోధైర్యాన్ని కోల్పోకుండా జాగ్రత్తవహించడం అవసరం. నూతన కార్యాలకు ఆటంకాలు ఏర్పడతాయి. ఇతరులకు హానితలపెట్టే కార్యాలకు దూరంగా ఉంటారు.

**తుల..**
విదేశయాన ప్రయత్నాలకు మార్గం సుగమమవుతుంది. కుటుంబ కలహాలకు దూరంగా ఉంటే మేలు. ఆరోగ్యం గురించి జాగ్రత్తపడటం మంచిది. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సహనం అన్నివిధాలా శ్రేయస్కరం. డబ్బును పొదుపుగా వాడుతారు.

**వృశ్చికం...**
నూతన వస్తు, వస్త్ర, ఆభరణాలు పొందుతారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. వినోదాల్లో పాల్గొంటారు. చర్చలు, సదస్సులు మిమ్మల్ని ఆకర్షిస్తాయి. మనోధైర్యాన్ని కలిగి ఉంటారు. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు...**
పిల్లలవల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. అధికారులతో గౌరవింపబడుతారు. పట్టుదలతో కొన్ని కార్యాలు పూర్తిచేసుకుంటారు. అనారోగ్య బాధలు తొలగిపోతాయి. ప్రయాణాలు జాగ్రత్తగా చేయడం మంచిది. నూతన వ్యక్తులు పరిచయమవుతారు.

**మకరం...**
ఆకస్మిక ధనలాభం ఉంటుంది. నూతన వస్తు, ఆభరణాలను పొందుతారు. కీర్తి, ప్రతిష్ఠలు పెరుగుతాయి. కుటుంబ సభ్యులతో సంతోషంగా కాలక్షేపం చేస్తారు. ఇతరులకు ఉపకారం చేయడానికి వెనుకాడరు. రుణబాధలు తొలగిపోతాయి. శత్రుబాధలు ఉండవు.

**కుంభం...**
బంధు, మిత్ర విరోధం ఏర్పడకుండా జాగ్రత్త పడటం మంచిది. మానసిక ఆందోళన అధికమవుతుంది. అనారోగ్య బాధలను అధిగమిస్తారు. అనవసర నిందలతో అపకీర్తి వస్తుంది. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేరు. నూతన కార్యాలకు ప్రణాళికలు వేస్తారు.

**మీనం...**
ధనచింత ఉండదు. సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. బంధు, మిత్రులతో సరదాగా గడుపుతారు. ప్రయాణాల వల్ల లాభం చేకూరుతుంది. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. అన్నివిధాలా సుఖాన్ని పొందుతారు.